# తెలుగురాష్ట్రం

APTEL/2016/66202

తెలుగు దినపత్రిక




శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి వార్ల
సేవలో ప్రధాని మోడీ

3 లో..


అమలాపురం | సంపుటి : 10 సంచిక : 237 | ఎడిటర్ : ఎ. రాజశేఖర్ | శుక్రవారం 17 అక్టోబర్ 2025 | పేజీలు 8 వెల : 5/-

published : Amalapuram Vol:10 Issue : 237 17-10-2025 Editor : A.RAJASEKHAR Pages : 8 Rs: 5/-




# స్వర్ణాంధ్రతోనే.. వికసిత్ భారత్ లక్ష్యం సాకారం



- ఏ చంద్రబాబు, పవన్ విజన్ అద్భుతం-ఏపీకి అండగా ఉంటాం: ప్రధాని మోదీ
- గూగుల్ రాకతో ప్రపంచమంతా ఏపీ వైపు చూస్తోంది.
- ఆత్మనిర్భర్ భారత్ కు సరికొత్త శక్తిగా ఏపీ
- చంద్రబాబు, పవన్ కళ్యాణ్ నాయకత్వంలోనే ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి
- నారా లోకేష్ సారధ్యంలో పండుగలా జీఎస్టీ సంస్కరణల ప్రచారం
- కర్నూలులో సూపర్ జీఎస్టీ-సూపర్ సేవింగ్స్ బహిరంగ సభలో ప్రధాని నరేంద్ర మోదీ
- ఏపీలో రూ.13,429 కోట్ల ప్రాజెక్టులకు శ్రీకారం చుట్టిన ప్రధాని



**కర్నూలు, అక్టోబర్ 16: (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**

వికసిత్ ఏపీతోనే వికసిత్ భారత్ లక్ష్యం సాకారం అవుతుందని ప్రధాని నరేంద్రమోదీ వ్యాఖ్యానించారు. స్థానిక ఉత్పత్తులను ప్రోత్సహించినప్పుడే జీఎస్టీ సంస్కరణలకు సార్ధకత చేకూరుతుందని స్పష్టం చేశారు. వికసిత్ భారత్, ఆత్మనిర్భర్ భారత్ వంటివి సాకారం కావడంలో ఏపీ కీలక పాత్ర పోషిస్తుందని ప్రధాని స్పష్టం చేశారు. ఏపీ యువత ఎంతో చైతన్య కలిగిన వారని... సీఎం చంద్రబాబు, డెప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ వంటి వారి నేతృత్వంలో ఏపీ అభివృద్ధి పథంలో

మిగిలింది 2లో..



## జీఎస్టీ 2.0 సామాన్య ప్రజలకు
# ఊరటనిచ్చే సంస్కరణ

- ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ గారి నిర్ణయంతో ప్రతి కుటుంబానికి ఏడాదికి రూ.20 వేల ప్రయోజనం
- ఆత్మ నిర్భర భారత్ తో దేశాన్ని ప్రపంచ పటంలో నిలిపిన నాయకుడు శ్రీ మోదీ గారు
- పెట్టుబడులు రావాలంటే ప్రభుత్వాలపై నమ్మకం ఉండాలి
- కూటమి ఆధ్వర్యంలో 15 ఏళ్లపాటు స్థిరమైన ప్రభుత్వం కొనసాగాలి
- సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ సభలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్



**కర్నూలు, అక్టోబర్ 16: (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**

'దేశంలో పన్నుల భారం పెరగడమే తప్ప ఎప్పుడూ తగ్గిన దాఖలాలు ఉండవు. గౌరవ ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ గారు తీసుకువచ్చిన జీఎస్టీ 2.0 సంస్కరణతో పేదలు, సామాన్యులకు పెద్ద ఎత్తున ప్రయోజనం కలుగుతుంది. విద్యా, వైద్యం ఖర్చుల భారం నుంచి ప్రజలకు ఊరట లభిస్తుంద'ని రాష్ట్ర ఉపముఖ్యమంత్రివర్యులు శ్రీ పవన్ కళ్యాణ్ గారు స్పష్టం చేశారు. జీఎస్టీ 2.0తో ప్రతి

మిగిలింది 2లో..

## మోదీ విజయం భారత్ విజయం...
# అదే మన విజయం

- 21వ శతాబ్దం నరేంద్ర మోదీదే
- క్రేంద్ర సహకారంతో రాష్టానికి అత్యధిక పెట్టుబడులు
- జ్రీఎస్టీ 2.0తో ప్రజలకు పొదుపూ-భరోసా
- త్వరలో రాయలసీమకు హైకోర్టు బెంచ్
- స్రూపర్ జీఎస్టీ- సూపర్ సేవింగ్స్ బహిరంగ సభలో సీఎం చంద్రబాబు



**కర్నూలు, అక్టోబర్ 16: (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**

కేంద్రంలో రాష్ట్రంలోని ఎన్డీఏ డబుల్ ఇంజన్ సర్కార్ తో ఆంధ్రప్రదేశ్ కు రెట్టింపు ప్రయోజనాలు దక్కుతున్నాయని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు. ప్రధాని మోదీ సహకారంతో రాష్ట్రానికి అత్యధిక పెట్టుబడులు వస్తున్నాయని సీఎం అన్నారు. గురువారం కర్నూలులో ఏర్పాటు చేసిన సూపర్ జీఎస్టీ - సూపర్ సేవింగ్స్, బచత్ ఉత్సవ్ బహిరంగ సభలో సీఎం ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. జీఎస్టీ 2.0 సంస్కరణలతో దేశ ప్రగతి వేగాన్ని పెంచటంలో ప్రధాని మోదీ కీలక నిర్ణయం తీసుకున్నారని సీఎం ప్రశంసించారు. ముఖ్యమంత్రిగా.. ప్రధానిగా 25 ఏళ్ల ప్రజాసేవ ప్రస్థానాన్ని పూర్తి చేసుకున్న ప్రధాని మోదీకి ముఖ్యమంత్రి శుభాకాంక్షలు తెలియచేశారు. అత్యంత అంకిత భావంతో దేశానికి సేవలు అందిస్తున్న మోదీ ఓ విశిష్టనేత అని కొనియాడారు. సరైన సమయంలో సరైన చోట సరైన నేతగా ప్రధాని స్థానంలో మోదీ ఉన్నారని.. ఆయన 21 వ శతాబ్దపు నేత అని సీఎం

మిగిలింది 2లో..

## ప్రభుత్వ కొనసాగింపుతో
# నెంబర్ వన్‌గా ఆంధ్రప్రదేశ్

- మంత్రి నారా లోకేశ్
- ఏపీపై ప్రధానికి అపారమైన ప్రేమ.. అడిగినవన్నీ ఇస్తున్నారన్న లోకేశ్
- నన్నూరులో "సూపర్ జీఎస్టీ-సూపర్ సేవింగ్స్" బహిరంగ సభ
- ప్రధాని మోదీపై నారా లోకేశ్ ప్రశంసలు



**కర్నూలు, అక్టోబర్ 16: (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**

స్థిరమైన ప్రభుత్వం కొనసాగితేనే సంపూర్ణ అభివృద్ధి సాధ్యమని, ప్రధానిగా నరేంద్ర మోదీ వరుసగా మూడోసారి బాధ్యతలు చేపట్టడం వల్లే భారతదేశం ప్రపంచంలో పదో స్థానం నుంచి నాలుగో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదిగిందని ఏపీ ఐటీ, ఎలక్ట్రానిక్స్, విద్యా శాఖల మంత్రి నారా లోకేశ్ స్పష్టం చేశారు. కర్నూలు జిల్లా ఓర్వకల్లు మండలం నన్నూరు చెక్‌పోస్ట్ సమీపంలో నిర్వహించిన "సూపర్ జీఎస్టీ-సూపర్ సేవింగ్స్" బహిరంగ సభలో లోకేశ్ ప్రసంగించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రధాని నరేంద్ర మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్

మిగిలింది 2లో..

# లండన్‌కు చంద్రబాబు

**ముఖ్యమంత్రి చంద్రబాబు లండన్ పర్యటన ఖరారు**

**నవంబర్ 2 నుంచి మూడు రోజుల పాటు టూర్**

**రాష్ట్రానికి పెట్టుబడుల ఆకర్షణే ప్రధాన లక్ష్యం**



**అమరావతి అక్టోబర్ 16 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**

ఆంధ్రప్రదేశ్‌కు పెట్టుబడులను ఆకర్షించడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి చంద్రబాబు మరో విదేశీ పర్యటనకు సిద్ధమవుతున్నారు. వచ్చే నెల ఆయన లండన్‌లో పర్యటించనున్నారు. ఈ పర్యటనకు సంబంధించిన షెడ్యూల్‌ను అధికారులు అధికారికంగా ధృవీకరించారు. నవంబర్ 2వ తేదీన ముఖ్యమంత్రి చంద్రబాబు లండన్‌కు బయల్దేరుతారు. ఈ

మిగిలింది 2లో..

# థాంక్యూ మోదీ గారూ!...

**ప్రధానికి ఘనంగా వీడ్కోలు పలికిన చంద్రబాబు, పవన్ కల్యాణ్**



**కర్నూలు, అక్టోబర్ 16: (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధి ప్రస్థానంలో ఒక కీలక ముందడుగు పడింది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తన కర్నూలు పర్యటనలో భాగంగా సుమారు రూ.13,430 కోట్ల విలువైన పలు అభివృద్ధి ప్రాజెక్టులకు గురువారం శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమం అనంతరం కర్నూలు విమానాశ్రయంలో ప్రధానికి

మిగిలింది 2లో..



## దీపావళికి ముందే
# ఢిల్లీలో డేంజర్ బెల్స్..

**కాలుష్యం గుప్పిట్లో దేశ రాజధాని!**

**ఢిల్లీ-ఎన్‌సీఆర్‌లో ప్రమాదకరంగా వాయు కాలుష్యం**

**పలు ప్రాంతాల్లో 300 దాటిన గాలి నాణ్యత సూచీ**

**'గ్రాప్' తొలి దశ ఆంక్షలు అమలు చేసిన అధికారులు**

**ప్రజలకు ఆరోగ్య నిపుణుల తీవ్ర హెచ్చరిక**

**ఘజియాబాద్, నోయిడాలలో అత్యధిక కాలుష్యం నమోదు**

**న్యూఢిల్లీ అక్టోబర్ 16 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**

దీపావళి పండగ ఇంకా రాకముందే దేశ రాజధాని ఢిల్లీని కాలుష్యపు పొగ కమ్మేసింది. గాలి నాణ్యత అత్యంత ప్రమాదకర



మిగిలింది 2లో..

# సంపాదకీయం

## ఉగ్రవాదుల ఉచ్చులో పాకిస్తాన్

పొరుగు దేశం పాకిస్తాన్ ఇంటాబయటా పెను సమస్యలతో సతమతమవుతోంది. ఉగ్రవాదాన్ని ఎగదోసి, ఆ మంటల్లో చలికాచుకుందామనుకున్న దాయాదిని ఇప్పుడవే మంటలు చుట్టుముట్టి, ఊపిరి సలపనివ్వడం లేదు. ఒకవైపు ఆర్థిక సంక్షోభంలో కూరుకుపోయి, దేశాన్ని ఎలా గట్టెక్కించాలో తెలియక పాక్ పాలకులు సతమతమవుతుంటే, ఉగ్రవాదం పెనుభూతమై కోరలు సాచి కబళించబూనడంతో దిక్కుతోచడం లేదు. గాజాలో పెచ్చుమీరుతున్న మరణాలు, ట్రంప్ శాంతి ప్రణాళికను నిరసిస్తూ వారం రోజుల క్రితం ప్రధాన రాజకీయ పార్టీలలో ఒకటైన తెహ్రీక్ -ఇ-లబ్బైక్ పాకిస్తాన్ కార్యకర్తలు ఇస్లామాబాద్, లాహోర్, కరాచీ వంటి ముఖ్య నగరాల్లో చేసిన ఆందోళనలు ఆ దేశంలో శాంతి భద్రతల పరిస్థితి ఎంతగా క్షీణించిందో కళ్లకుకట్టాయి. ఆ అల్లర్లను అణచివేశామన్న సంతృప్తి షెహబాజ్ షరీఫ్ ప్రభుత్వానికి ఒక్క రోజైనా మిగలకుండానే అఫ్ఘనిస్తాన్‌తో ఘర్షణలు పెచ్చుమీరాయి. లష్కరే తోయిబా, జైషే మహమ్మద్ వంటి ఉగ్రవాద సంస్థలకు ఊపిరులూది, ఇండియాపైకి ఎగదోసి వినోదం చూద్దామనుకున్న దాయాది దేశానికి తెహ్రీక్-ఇతాలిబాన్ పాకిస్తాన్ (టిటిపి) సీమాంతర ఉగ్రవాదం ఎలా ఉంటుందో రుచి చూపిస్తోంది. అఫ్గాన్ గడ్డపైనుంచి పాకిస్తాన్‌లో ఉగ్రవాద కార్యకలాపాలు నిర్వహిస్తున్న ఈ సంస్థ పాక్ ప్రభుత్వానికి కంటిమీద నిద్ర లేకుండా చేస్తోంది. ఖైబర్ పఖ్తుంఖ్వా ప్రావిన్సులో ఇటీవల జరిపిన దాడుల్లో సైనిక నష్టం జరగడంతో పాక్ భగ్గుమంది. టిటిపి ప్రధాన నేతలను మట్టుబెట్టే ఉద్దేశంతో కాబూల్ పై బాంబు దాడులకు తెగబడటంతో తాలిబాన్ ప్రభుత్వం ఎదురు దాడులు ప్రారంభించింది. %ూశ్రీంశీ =ఝుం% - కల్తీ మద్యప్రవాహం ఆగేనా? ఉగ్రవాదుల పీచమణిచేందుకు భారత్ చేపట్టిన సర్జికల్ స్ట్రయిక్స్, ఆపరేషన్ సిందూర్ ను తప్పుబట్టిన పాకిస్తాన్‌కు సీమాంతర ఉగ్రవాదం ఎంతటి ప్రమాద హేతువో ఇప్పుడు అర్థమవుతున్నట్లుంది. వాస్తవానికి అఫ్గానిస్తాన్ - పాకిస్తాన్ మధ్య సంబంధ బాంధవ్యాలు మొదటినుంచీ అంతంతమాత్రమే. ఇరుదేశాలనూ విభజిస్తున్న డ్యురాండ్ రేఖను తాము గుర్తించబోమంటూ అఫ్గాన్ మొదటినుంచీ తెగేసి చెబుతూ వస్తోంది. తాలిబాన్ల చేతికి పగ్గాలు వచ్చాక ఇరుదేశాల మధ్య సంబంధాలు మరింతగా క్షీణించాయి. దీనికి ప్రధాన కారణం తెహ్రీక్-ఇ-తాలిబాన్ పాకిస్తాన్ సంస్థే. 2007లో ఏర్పడిన ఈ సంస్థ షియా వ్యతిరేక ఉద్యమాన్ని నెత్తికెత్తుకుని, ఆత్మాహుతి బాంబుదాడులకు పాల్పడటంతో అనతికాలంలోనే నిషేధానికి గురైంది. అఫ్గానిస్తాన్‌లో అమెరికా ఆక్రమణలకు మద్దతు పలికిందన్న కారణంగా పాకిస్తాన్ పై టిటిపి కక్ష గట్టింది. ఇమ్రాన్ ఖాన్ ప్రధానిగా ఉన్నప్పుడు టిటిపిని దారికి తెచ్చేందుకు తాలిబాన్ ప్రభుత్వంతో సంప్రదింపులు జరిపారు. కానీ, ఏ ఒప్పందమూ కుదరకముందే ఆయన జైలుపాలయ్యారు. తదనంతరం అధికారంలోకి వచ్చిన ప్రధాని షెహబాజ్ ప్రభుత్వాన్ని కుప్పకూల్చడమే లక్ష్యంగా టిటిపి మరింతగా పేట్రేగిపోతోంది. గత ఎనిమిది నెలల్లో టిటిపి 2414 మంది పాక్ పౌరులను హతమార్చినట్లు పాకిస్తాన్‌కు చెందిన సెంటర్ ఫర్ రీసెర్చ్ అండ్ సెక్యూరిటీ స్టడీస్ సంస్థ అధ్యయనంలో తేలింది. తాజాగా టిటిపి పాక్ సైనికులను లక్ష్యం చేసుకోవడంతో ఉద్రిక్తతలు ఒక్కసారిగా భగ్గుమన్నాయి. అఫ్గాన్-, పాక్ రాజకీయ సంక్షోభంపై ఇప్పటికే అమెరికా అధ్యక్షుడు ట్రంప్ స్పందించినా, మారిన రాజకీయ పరిస్థితుల నేపథ్యంలో భారత్‌తో సన్నిహిత సంబంధాలను ఆశిస్తున్న చైనా మాత్రం ఆచితూచి వ్యవహరిస్తోంది. శత్రువుకు శత్రువు మనకు మిత్రుడనే విధంగా పాక్ తో వైరం అఫ్గానిస్తాన్‌ను భారత్‌కు దగ్గర చేసింది. ఆ దేశ విదేశాంగ మంత్రి భారత్‌లో పర్యటిస్తున్నప్పుడే పాక్- అఫ్గాన్‌ల మధ్య ఘర్షణలు తలెత్తడం కాకతాళీయమే అయినా, భారత్ కు ఈ పరిణామం కలిసివచ్చే అంశమే. ఇరుగుపొరుగు దేశాలతో భారత్ సంబంధాలు అంతంతమాత్రంగానే ఉన్న నేపథ్యంలో అఫ్గాన్ దగ్గర కావడం ఒకింత హర్షించదగిన పరిణామం. అఫ్గాన్‌లో తాలిబాన్ ప్రభుత్వాన్ని భారత్ అధికారికంగా గుర్తించకపోయినా, పూర్తిగా ఆ దేశంతో దౌత్య సంబంధాలను తెంచుకోలేదు. ప్రజా సేవకుడు... పార్టీ విధేయుడు తాజాగా అఫ్గాన్ విదేశాంగ మంత్రి పర్యటనతో సంబంధాలు మళ్లీ బలోపేతం కానున్నాయి. కాబూల్‌లో నాలుగేళ్ల క్రితం మూసివేసిన దౌత్య కార్యాలయాన్ని మళ్లీ తెరిచేందుకు భారత్ అంగీకరించడం ఒక శుభపరిణామం. అఫ్గానిస్తాన్ పునర్ నిర్మాణంలో భారత్ ఇప్పటికీ తన వంతు పాత్ర పోషిస్తోంది. తాజా బడ్జెట్ లోనూ 25 మిలియన్ డాలర్ల సహాయాన్ని ప్రకటించడం ఇందుకు ఉదాహరణగా చెప్పుకోవచ్చు. పాకిస్తాన్‌ను కట్టడి చేసేందుకు అఫ్గాన్‌తో స్నేహం వెదకబోయిన తీగ కాలికి తగిలిన చందంగా ఉపయోగపడుతుందని ఆశిద్దాయి

# స్వర్ణాంధ్రతోనే వికసిత్ భారత్ లక్ష్యం సాకారం

వెళ్లారని... కేంద్రం కూడా పూర్తిగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి సహకరిస్తుందని ప్రధాని చెప్పారు. సూపర్ జీఎస్టీ-సూపర్ సేవింగ్స్ బహిరంగ సభ గురువారం నన్నూరు చెక్ పోస్ట్ సమీపంలో జరిగింది. శ్రీశైలంలో మల్లికార్జున స్వామి వారిని, భ్రమరాంబ అమ్మవారిని దర్శించుకున్న అనంతరం అనంతరం ప్రధాని కర్నూలు చేరుకున్నారు. కర్నూలులో సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ జీఎస్టీ బచత్ ఉత్సవ్ పై ఏర్పాటు చేసిన బహిరంగ సభా వేదికకు చేరుకున్న ప్రధానికి మంత్రులు, ఉమ్మడి కర్నూలు జిల్లా ప్రజా ప్రతినిధులు స్వాగతం పలికారు. హెలిప్యాడ్ నుంచి సభా ప్రాంగణం వరకు ప్రధాని మోదీ, సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఓపెన్ టాప్ జీపులో ప్రజలకు అభివాదం చేస్తూ వేదికపైకి చేరుకున్నారు. ఓపెన్ టాప్ జీపులో ర్యాలీగా వచ్చిన ముగ్గురు నేతలకు భారత్ మాతాకీ జై అంటూ మువ్వన్నెల జెండాలతో ప్రజలు స్వాగతం పలికారు. బహిరంగ సభలో జీఎస్టీ సంస్కరణలపై ప్రధాని నరేంద్ర మోదీ మాట్లాడుతూ..."ఆంధ్రప్రదేశ్ శాస్త్రసాంకేతికంగా అభివృద్ధి చెందిన ప్రదేశం, యువత ఎంతో ప్రతిభావంతులు. ఏపీలో విజన్ ఉన్న చంద్రబాబు, పవన్ కళ్యాణ్ లాంటి నేతలు ఉన్నారు. కేంద్ర ప్రభుత్వ సహకారం కూడా ఉంది. గత 16 నెలల్లో డబుల్ ఇంజన్ సర్కారు వల్ల ఏపీలో ప్రగతి వేగంగా జరుగుతోంది. ఢిల్లీ, అమరావతిలు రెండూ అభివృద్ధి దిశగా వేగంగా ముందుకు వెళ్తున్నాయి. దేశ ఆర్థిక విప్లవానికి ఆంధ్రప్రదేశ్ ఓ కీలక ప్రాంతంగా ఉంది. సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ నాయకత్వంలో రాష్ట్రం వేగంగా అభివృద్ధి దిశగా నడుస్తోంది. భారత్ దేశంతో పాటు ఆంధ్రప్రదేశ్ ప్రగతి వేగాన్ని ప్రపంచం గమనిస్తోంది. గూగుల్ లాంటి ఐటీ దిగ్గజం ఏపీలో అతిపెద్ద పెట్టుబడిని ప్రకటించింది. దేశపు తొలి అతిపెద్ద ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ కేంద్రం విశాఖలో ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. అమెరికా వెలుపల భారీ పెట్టుబడితో ఏపీలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ హబ్ పెడుతున్నట్టు గూగుల్ సీఈఓ నాతో చెప్పారు. డేటా సెంటర్, ఫైబర్ ఆప్టిక్ నెట్‌వర్క్ లాంటి అత్యాధునిక మౌలిక సదుపాయాలు ఈ కేంద్రంలో ఏర్పాటు కాబోతున్నాయి. ప్రపంచ దేశాలను కలుపుతూ వేయనున్న సబ్ సీ కేబుల్ ద్వారా తూర్పు తీరం బలోపేతం అవుతుంది. విశాఖలో ఏర్పాటు కానున్న కనెక్టివిటీ హబ్ భారత్ కే కాదు ప్రపంచానికి సేవలందిస్తుంది. ఈ విషయంలో సీఎం చంద్రబాబు విజన్ ను అభినందిస్తున్నాను. 21వ శతాబ్దపు మాన్యుఫాక్చరింగ్ కేంద్రంగా ప్రపంచ దేశాలు భారత్ వైపు చూస్తున్నాయి. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం భారత్ ఉత్పత్తి కేంద్రంగా రూపు దిద్దుకుంటోంది. ఆత్మనిర్భర భారత్ లో ఏపీ కీలకంగా మారింది." అని ప్రధాని అన్నారు.

### ఆంధ్ర ప్రదేశ్ ప్రగతిని కాంగ్రెస్ నాశనం చేసింది

"కాంగ్రెస్ ప్రభుత్వాలు ఆంధ్రప్రదేశ్ ప్రగతిని నాశనం చేశాయి. ఎన్డీఏ ప్రభుత్వ హయాంలో ఏపీ ప్రగతి ద్వారాలు తెరుచుకుని వేగంగా అభివృద్ధి వైపు అడుగులు వేస్తోంది. దేశ ప్రగతికి ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి చాలా కీలకం. రాయలసీమ అభివృద్ధితోనే ఏపీ అభవృద్ధి ఉంది. కర్నూలులో ప్రారంభించిన ప్రాజెక్టులు రాయలసీమ ప్రాంత ప్రగతికి సరికొత్త ద్వారాలు తెరుస్తాయి. పారిశ్రామిక అభివృద్ధి వేగంగా జరుగుతుంది. ఏపీ వేగవంతమైన అభివృద్ధి కోసం కొప్పర్తి -ఒర్వకల్ పారిశ్రామిక నోడ్ల ద్వారా వచ్చే పెట్టుబడులతో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పెరుగుతాయి. రాయలసీమలోని ప్రతి జిల్లాలోనూ ఉద్యోగ అవకాశాలు మెరుగవుతాయి. ఆత్మనిర్భర్ భారత్ కు సరికొత్త శక్తిగా ఏపీ తయారవుతోంది. కృష్ణా జిల్లా నిమ్మకూరులో రక్షణ రంగానికి చెందిన నైట్ విజన్ గాగుల్స్, క్షిపణుల సెన్సార్లు, డ్రోన్ గార్డులను తయారు చేసే సంస్థ ఏర్పాటు కావడం ముదావహం. రక్షణ రంగ ఉత్పత్తుల ఎగుమతులు కూడా చేసేందుకు ఆస్కారం ఇస్తుంది. ఆపరేషన్ సింధూర్ లో దేశంలో తయారైన ఉత్పత్తుల బలం ఏమిటో చూశాం. కర్నూలును భారత్ డ్రోన్ హబ్ తయారు చేయాలని ఏపీ నిర్ణయించటం సంతోషం. ఆపరేషన్ సింధూర్ ద్వారా డ్రోన్ల పనితీరు ఏమిటో తెలియచెప్పింది. డ్రోన్ల తయారీ ద్వారా కర్నూలు భారత్ కు ఓ గర్వకారణంగా నిలుస్తుంది." అని ప్రధాన మంత్రి చెప్పారు.

### ప్రారంభించిన ప్రాజెక్టులు ప్రగతికి మార్గాలు

"ఈ ప్రాజెక్టులన్నీ రాష్ట్రంలో కనెక్టివిటి బలోపేతం కావటంతో పాటు పరిశ్రమలను బలోపేతం చేస్తాయి. ఈ ప్రాజెక్టులతో కర్నూలుతో పాటు పరిసర ప్రాంతాలకు ప్రయోజనం కలుగుతుంది. దేశానికైనా, రాష్ట్రానికైనా ఇంధన భద్రత అవసరం. ప్రస్తుతం 3 వేల కోట్ల విలువైన ట్రాన్స్ మిషన్ ప్రాజెక్టులను ప్రారంభించాం. తద్వారా దేశ ఇంధన సామర్థ్యం పెరుగుతుంది. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నప్పుడు బ్లాక్ అవుట్ లాంటి విద్యుత్ సంక్షోభాలు వచ్చాయి. తలసరి విద్యుత్ వినియోగం 1000 యూనిట్ల కంటే తక్కువే ఉంది. చాలా గ్రామాల్లో విద్యుత్ స్తంభాలు కూడా లేని పరిస్థితి. ఇప్పుడు క్లీన్ ఎనర్జీ నుంచి మన అవసరాలకు తగినంత ఉత్పత్తిలో రికార్డులు సృష్టిస్తున్నాం. 1400 యూనిట్ల తలసరి విద్యుత్ వినియోగం ఇప్పుడు దేశంలో ఉంది. తగినంత విద్యుత్ దేశ ప్రజలకు లభ్యం అవుతోంది. శ్రీకాకుళం నుంచి ఆంగుల్ వరకూ గ్యాస్ పైప్ లైన్ ను జాతికి అంకితం చేశాం. 20 వేల సిలెండర్ల సామర్థ్యంతో ఇండేన్ బాటిలింగ్ ప్లాంట్ ను చిత్తూరులో ప్రారంభించాం. మల్టీమోడల్ ఇన్ఫ్రా ప్రాజెక్టులతో కనెక్టివిటీ పెంచుతున్నాం. సబ్బవరం నుంచి షీలా నగర్ వరకూ కొత్త హైవేతో కనెక్టివిటీ పెరిగింది. రైల్వే రంగంలో కొత్త యుగం ప్రారంభమైంది. ప్రయాణికులకు మెరుగైన సౌకర్యాలు అందేలా ప్రాజెక్టులను ప్రారంభించుకున్నాం. స్వాతంత్ర్యం సాధించి వందేళ్లు పూర్తైన 2047 నాటికి దేశం వికసిత్ భారత్ గా తయారవుతుంది. వికసిత్ భారత్ 2047 సాధన సంకల్పానికి స్వర్ణాంధ్ర లక్ష్యం మరింత బలం అందిస్తుంది." అని మోదీ వెల్లడించారు.

### ప్రజలకు మెరుగైన సేవలందించడమే లక్ష్యం

"పౌరులకు అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి చేయాలనేది ఎన్డీఏ ప్రభుత్వ నినాదం. ఈజ్ ఆఫ్ లివింగ్ అనే అధ్యాయం దేశంలో ప్రారంభమైంది. ప్రజల జీవితాలను సులభతరం చేసే సంకల్పంతో ఎన్డీఏ పని చేస్తోంది. 12 లక్షల ఆదాయం ఉన్న ప్రతీ ఒక్కరికి పన్ను లేకుండా చేశాం. వృద్ధుల కోసం ఆయుష్మాన్ భారత్ లాంటి సదుపాయాలు కల్పిస్తున్నాం. సరిగ్గా నవరాత్రి ముందు జీఎస్టీ సంస్కరణలు అమల్లోకి తీసుకువచ్చాం. ప్రజలపై పన్నుల భారం తొలగించాం. మంత్రి నారా లోకేష్ ఆధ్వర్యంలో జీఎస్టీ పొదుపు ఉత్సవాన్ని పండుగలా చేసుకున్నారు. సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ పేరిట కార్యక్రమాలు చేపట్టటం అభినందనీయం. ఈ జీఎస్టీ సంస్కరణల వల్ల రూ.8 వేల కోట్ల మేర ప్రజలకు ఆదా అవటం సంతోషం. కానీ ఆ ప్రయోజనాలు అందరికీ అందాల్సి ఉంది... అప్పుడే అది సఫలమైనట్టు. 21 వ శతాబ్దం భారత దేశానిది, 140 కోట్ల మంది భారతీయులది." అని ప్రధాని చెప్పారు.

### శ్రీశైల దర్శనం ఆనందాన్నిచ్చింది

"ఢిల్లీ నుంచి నుంచి నేరుగా కర్నూలు ఎయిర్ పోర్టుకు చేరుకున్న ప్రధాని నరేంద్ర మోదీకి గవర్నర్ ఎస్ అబ్దుల్ నజీర్, సీఎం చంద్రబాబు, డెప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్, బీజేపీ ఏపీ అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ సహా... వివిధ ప్రజా ప్రతినిధులు, ఉన్నతాధికారులు స్వాగతం పలికారు. కర్నూలు ఎయిర్ పోర్టు నుంచి సీఎం, డెప్యూటీ సీఎంలతో కలిసి శ్రీశైల దేవస్థానానికి హెలీకాప్టరులో వెళ్లారు. దేవస్థానంలో కొలువైన శ్రీశైల భ్రమరాంబిక, మల్లిఖార్జున స్వామి వార్లను ప్రధాని దర్శించుకున్నారు. ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీశైల క్షేత్రం విశేషాలను ప్రధాని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా అర్చకులు ప్రధానికి వేదశీర్వాచనాలిచ్చి... తీర్థ ప్రసాదాలు అందించారు. ఆ తర్వాత ఛత్రపతి శివాజీ ధ్యాన మందిరాన్ని ప్రధాని సహా సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సందర్శించారు. అక్కడున్న శిల్పాలను, చిత్రపటాల్లోని విశేషాలను ప్రధానికి నిర్వాహకులు వివరించారు. అనంతరం భ్రమరాంబిక గెస్ట్ హౌసులో ప్రధాని భోజన విరామం తీసుకున్నారు. ఆ తర్వాత హెలీకాప్టర్ ద్వారా కర్నూలులో సూపర్ సేవింగ్స్-సూపర్ జీఎస్టీ బహిరంగ సభ ప్రాంగణానికి చేరుకున్నారు. సూపర్ జీఎస్టీ-సూపర్ సేవింగ్స్ ప్రచారంలో భాగంగా నిర్వహించిన వివిధ పోటీల్లో విజేతలైన స్కూలు విద్యార్థులు అందించిన చిత్రపటాన్ని ప్రధాని అందుకున్నారు. రాయలసీమ ప్రాంతంలో కొలువైన అహోబిలం నర్సింహస్వామి, మహా నందీశ్వరుడు, మంత్రాలయం రాఘవేంద్ర స్వామి ప్రాశస్త్యాన్ని ప్రధాని తన ప్రసంగంలో గుర్తు చేసుకున్నారు. ద్వాదశ జ్యోతిర్లింగాలలో తొలి జ్యోతిర్లింగం ఉన్న సోమనాథ్ ఆలయం ఉన్న గుజరాత్ లో తాను జన్మించానని.. విశ్వనాధుడి భూమి వారణాసిలో సేవచేసే అవకాశం దక్కిందని అన్నారు. రెండో జ్యోతిర్లింగం శ్రీశైల మల్లిఖార్జున స్వామిదని.. ఇప్పుడు శ్రీశైలం వచ్చి మల్లిఖార్జున స్వామి వారి ఆశీర్వచనాలు తీసుకోవడం ఆనందంగా ఉందన్నారు. ఛత్రపతి శివాజీ ధ్యాన మందిరాన్ని కూడా దర్శించానని ఛత్రపతి శివాజీ, అల్లమ్మ ప్రభు, అక్కమహాదేవి లాంటి శివభక్తులకు ప్రణామాలు తెలిపారు. ఉయ్యాలవాడ నర్సింహారెడ్డి లాంటి ధీరులకు నమస్కారం చేస్తున్నానని ప్రధాని అన్నారు. ఈ సూపర్ జీఎస్టీ-సూపర్ సేవింగ్స్ బహిరంగ సభలో గవర్నర్ ఎస్ అబ్దుల్ నజీర్, ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ, మంత్రి నారా లోకేష్ సహా పలువురు కేంద్ర మంత్రులు, రాష్ట్ర మంత్రులు, ఉమ్మడి కర్నూలు జిల్లాకు చెందిన ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఊరటనిచ్చే సంస్కరణ

కుటుంబానికి ఏడాదికి రూ. 20 వేల వరకు ఆదా అవుతుందన్నారు. ఆత్మ నిర్భర భారత్ ద్వారా ప్రపంచ పటంలో దేశాన్ని నిలబెట్టిన శ్రీ మోదీ గారి కృషితో దేశంలో, రాష్ట్రంలో పెట్టుబడులు వెల్లు వెల్లువెత్తుతున్నాయన్నారు. గూగుల్ లాంటి అతిపెద్ద ప్రాజెక్టులు ఆంధ్రప్రదేశ్ కి వచ్చాయని తెలిపారు. ఎలాంటి ఫలితం ఆశించకుండా దేశ సేవే పరమావధిగా పని చేస్తున్న కర్మ యోగి ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ ు అని అభివర్ణించారు. కర్నూలు నగర శివారు నన్నూరు వద్ద నిర్వహించిన సూపర్ జీఎస్టీ - సూపర్ సేవింగ్స్ పేరిట నిర్వహించిన బహిరంగ సభలో ప్రధాని శ్రీ నరేంద్ర మోదీ గారు, రాష్ట్ర గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ గారు, ముఖ్యమంత్రి శ్రీ చంద్రబాబు నాయుడు గారు, కేంద్ర, రాష్ట్ర మంత్రులతో కలసి ఉప ముఖ్యమంత్రివర్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సభకు హాజరైన అశేష జనవాహినిని ఉద్దేశించి శ్రీ పవన్ కళ్యాణ్ గారు మాట్లాడుతూ... "ధర్మాన్ని పట్టుకుని ముందుకు వెళ్తున్న శ్రీ నరేంద్ర మోదీ గారి లాంటి వ్యక్తి ప్రధానిగా ఉండడం మన అదృష్టం. శ్రీ మోదీ గారు దేశాన్ని మాత్రమే కాదు.. రెండు తరాలను ముందుకు నడుపుతున్నారు. భావి తరానికి మార్గదర్శనం చేస్తున్నారు. దేశం తలెత్తుకొనేలా ఆత్మ నిర్భర్ భారత్ తీసుకువచ్చారు. మేము సేవకులం మాత్రమే కాదు అవసరం అయితే ప్రపంచానికి దిశానిర్దేశం చేస్తామని చాటి చెప్పారు. భారత్ అగ్రగామి.. ఎవరికీ భయపడే దేశం కాదని చేతల ద్వారా తెలియ చెప్పారు.

### ప్రజల ఆకాంక్షలను ముందుకు తీసుకువెళ్తాము

ఒక దేశపు జెండా ఎలా పౌరుషంగా ఉంటుందో.. అలాగే మన దేశాన్ని ప్రపంచ పటంలో నిలబెట్టిన శ్రీ మోదీ గారు ఈ రోజున మన రాష్ట్రానికి విచ్చేసి రూ. 13 వేల కోట్లకు పైగా అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. ఒక్క ఓర్వకల్లు పారిశ్రామికవాడలోనే రూ. 4 వేల కోట్ల పెట్టుబడులు వస్తున్నాయి. పెట్టుబడులు రావాలి అంటే ప్రభుత్వాలపై నమ్మకం ఉండాలి. కూటమి ప్రభుత్వం కనీసం 15 ఏళ్ల పాటు అధికారంలో ఉండాలి. పెట్టుబడులు పరిశ్రమల నమ్మకాన్ని సడలించకుండా అంతా కలిసి ఉండి స్థిరమైన ప్రభుత్వాన్ని కొనసాగిస్తాం. గౌరవ ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ గారి మార్గదర్శకత్వంలో, ముఖ్యమంత్రి శ్రీ చంద్రబాబు నాయుడు గారి నాయకత్వంలో ప్రజల ఆకాంక్షలను ముందుకు తీసుకువెళ్తామని తెలియజేస్తున్నాను" అన్నారు.

### శ్రీ మోదీ గారికి సత్కారం

అంతకు ముందు సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ సభ వేదికపై గౌరవ ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ గారిని ముఖ్యమంత్రి శ్రీ చంద్రబాబు నాయుడు గారు, శ్రీ పవన్ కళ్యాణ్ గారు సత్కరించారు. మహాశివుని ప్రతిమను బహూకరించారు.

# అదే మన విజయం

వ్యాఖ్యానించారు. ఎలాంటి విరామం లేకుండా ప్రజల సేవలోనే ఆయన అంకితమై ఉన్నారని.. తాను చూసిన ప్రధానుల్లో మోదీ అత్యంత ప్రగతిశీల నేత అని అన్నారు. దేశ అభివృద్ధి కోసం ఆయన కీలకమైన సంస్కరణలు తీసుకువచ్చారని తద్వారా ప్రపంచవ్యాప్తంగా భారత్ అగ్రస్థానానికి చేరుకుంటోందని అన్నారు. 11 ఏళ్ల క్రితం 11వ స్థానంలో ఉన్న భారతదేశం ప్రధాని మోదీ సంకల్పంతో ఇప్పుడు 4వ స్థానానికి చేరిందని... వికసిత్ భారత్ లక్ష్యంలో భాగంగా 2047కు దేశం సూపర్ పవర్ గా మారుతుందని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ఆపరేషన్ సింధూర్ ద్వారా సైనిక పరంగా భారతదేశ సత్తాను ప్రపంచానికి చాటేలా చేశారని ముఖ్యమంత్రి అన్నారు.

### జీఎస్టీ సంస్కరణలతో ప్రజలందరికీ లాభమే

ఒకే దేశం %-% ఒకే పన్ను %-% ఒకే మార్కెట్ నినాదంతో వచ్చిన జీఎస్టీ పన్ను విధానంలో ప్రస్తుత సంస్కరణల వల్ల 99 శాతం వస్తువులు సున్నా నుంచి 5 శాతం పన్ను పరిధిలోకి వచ్చాయని.. తద్వారా అన్ని వస్తువుల ధరలు తగ్గాయని సీఎం అన్నారు. జీఎస్టీ 2.0తో పన్నులు తగ్గి పేదలు, మధ్యతరగతికి గణనీయంగా ఉపశమనం కలిగిందని అటు వ్యాపారులు, ఎంఎస్ఎంఈ వర్గాలకూ ప్రయోజనం చేకూరుతోందని స్పష్టం చేశారు. విద్యార్థులు, రైతులు, చిరుద్యోగులు, చిరు వ్యాపారులు, వృద్ధులు, కూలీలు, కార్మికులు ఇలా అన్ని వర్గాలకు లబ్ధి కలిగించేలా సంస్కరణలు ఉన్నాయని సీఎం పేర్కొన్నారు. జీఎస్టీ తగ్గింపుతో ప్రతీ కుటుంబానికీ రూ.15 వేల వరకూ ఆదా అవుతుందని స్పష్టం చేశారు. దసరా నుంచి దీపావళి వరకూ జీఎస్టీ సంస్కరణల్ని పండుగలా నిర్వహిస్తున్నామని వెల్లడించారు. రాష్ట్రంలో ఇప్పటి వరకూ 98 వేల ఈవెంట్లు నిర్వహించి అవగాహన కల్పిస్తున్నట్టు వివరించారు. జీఎస్టీ బచత్ ఉత్సవ్ కాస్తా ఇవాళ భరోసా ఉత్సవ్ గా మారిందని చంద్రబాబు అన్నారు. డబుల్ ఇంజన్ సర్కార్ తో రాష్ట్రానికి డబుల్ ప్రయోజనాలు కలుగుతున్నాయని సీఎం అభిప్రాయం వ్యక్తం చేశారు. సూపర్ సిక్స్ పథకాలు, సూపర్ జీఎస్టీతో ప్రజలకు సూపర్ గా పొదుపు జరిగిందని సీఎం అన్నారు.

### స్వదేశీ మంత్రమే బ్రహ్మాస్త్రం

ప్రపంచ మార్కెట్లను ప్రభావితం చేస్తున్న టారిఫ్ లను ఎదుర్కొనేందుకు ప్రధాని మోదీ ఇచ్చిన స్వదేశీ పిలుపే తారకమంత్రం అవుతుందని సీఎం అన్నారు. ఈ స్వదేశీ పిలుపును అందిపుచ్చుకుని సెమీ కండక్టర్ల నుంచి శాటిలైట్ల వరకూ చిప్ ల నుంచి షిప్పుల వరకూ ఏపీలోనే ఉత్పత్తి చేసేలా కార్యాచరణ చేపట్టామని అన్నారు. సూపర్ సిక్స్ హామీల్లో భాగంగా మెగా డీఎస్సీ, పీఎం కిసాన్-అన్నదాత సుఖీభవ, స్త్రీశక్తి, తల్లికి వందనం, దీపం-2.0, పెన్షన్ల పంపిణీ, వంటి సంక్షేమ పథకాలను కేంద్ర సహకారంతోనే సూపర్ హిట్ చేశామని ముఖ్యమంత్రి వ్యాఖ్యానించారు. రాష్ట్రానికి 16 నెలలుగా ప్రధాని మోదీ అందిస్తున్న సాయాన్ని మరువలేం అన్నారు. కేంద్రం సహకారంతో అమరావతిని నిలబెట్టామని, పోలవరాన్ని గాడిన పెట్టామని, విశాఖ ఉక్కును బలోపేతం చేశామన్నారు. ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ అత్యధిక పెట్టుబడులు సాధిస్తోందని విశాఖలో ఆర్సెల్లార్ మిట్టల్, 15 బిలియన్ డాలర్ల పెట్టుబడితో గూగుల్ ఏఐ డేటా హబ్ వస్తోందని, నెల్లూరులో భారత్ పెట్రోలియం కార్పోరేషన్ రిఫైనరీ వస్తోందని ముఖ్యమంత్రి అన్నారు. రాయలసీమకు త్వరలో హైకోర్టు బెంచ్ రాబోతోందని సీఎం చెప్పారు. రాయలసీమలో స్టీల్, స్పేస్, డిఫెన్స్, ఏరో స్పేస్, ఆటోమొబైల్, ఎలక్ట్రానిక్స్, డ్రోన్స్ తయారీ, గ్రీన్ ఎనర్జీ, ఫుడ్ ప్రాసెసింగ్, సిమెంట్ పరిశ్రమలు వస్తున్నాయన్నారు. వీటితో పాటు సెమీ కండక్టర్ యూనిట్, క్వాంటం వ్యాలీ రావడానికి కారణమైన ప్రధానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియచేస్తున్నట్టు సీఎం వ్యాఖ్యానించారు.

### ఏపీలో రూ.13,429 కోట్ల కేంద్ర ప్రాజెక్టులు

రాష్ట్రంలో విద్యుత్, రైల్వే, జాతీయ రహదారులు, పారిశ్రామిక, రక్షణ రంగాలకు చెందిన రూ. 13,429 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు ప్రధాని శ్రీకారం చుట్టారు. వర్చువల్ విధానం ద్వారా వివిధ ప్రాజెక్టులను మోదీ ప్రారంభించారు. అలాగే ఇంకొన్నింటిని శంకుస్థాపనలు చేశారు. మరో రెండు ప్రాజెక్టులను జాతికి అంకితం చేశారు. రూ.9,449 కోట్ల విలువైన 5 అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు. రూ.1704 కోట్ల విలువైన 8 అభివృద్ధి పనులను ప్రధాన మంత్రి ప్రారంభించారు. ఇక రూ.2276 కోట్ల విలువైన 2 ప్రాజెక్టులను ప్రధాని జాతికి అంకితం చేశారు.

లిశంకుస్థాపనలు:లి విద్యుత్ ట్రాన్స్ మిషన్ వ్యవస్థ - రూ. 2886 కోట్లు, ఓర్వకల్లు-కొప్పర్తి పారిశ్రామిక కారిడార్ - రూ. 4922 కోట్లు, కొత్త వలస - విజయనగరం మధ్య 4వ లైన్ %-% రూ. 493 కోట్లు, పెందుర్తి - సింహాచలం నార్త్ మధ్య రైల్ ఫ్లైఓవర్ లైన్ - రూ. 184 కోట్లు, సబ్బవరం-షీలానగర్ జాతీయ రహదారి - రూ. 964 కోట్లు.

లిప్రారంభోత్సవాలు:లి రేణిగుంట - కడప - మదనపల్లె రోడ్డు - రూ. 82 కోట్లు, కడప %-% నెల్లూరు - చునియంపల్లి రోడ్లు - రూ. 286 కోట్లు, కనిగిరి బైపాస్ రోడ్ - రూ. 70 కోట్లు, గుడివాడ-నూజెండ్ల వద్ద 4లేన్ల రోడ్డు ఓవర్ బ్రిడ్జి %-% రూ. 98 కోట్లు, కల్యాణదుర్గం - రాయదుర్గం - మొలకలమూరు రోడ్డు %-% రూ. 13 కోట్లు, పీలేరు - కలసూర్ నాలుగు లేన్ల రోడ్ - రూ. 593 కోట్లు, నిమ్మకూరులోని %దీజూ%లో అడ్వాన్స్‌డ్ నైట్ విజన్ గ్లాసుల ఉత్పత్తి కేంద్రం - రూ. 362 కోట్లు, చిత్తూరులోని ఇండేన్ బాట్లింగ్ ప్లాంట్ %-% రూ. 200 కోట్లు.

లిజాతికి అంకితం: కొత్తవలస %-%కొరాపుట్ రైల్వే డబ్లింగ్ పనులు%-% రూ. 546 కోట్లు, శ్రీకాకుళం- అంగుల్ నాచురల్ గ్యాస్ పైప్‌లైన్ - రూ. 1730 కోట్లు. లిశ్రీశైల మల్లిఖార్జునుడ్ని దర్శించిన ప్రధాని, సీఎం కర్నూలు విమానాశ్రయం నుంచి శ్రీశైల క్షేత్రానికి హెలికాప్టర్ లో వెళ్లిన ప్రధాని మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ శ్రీశైల మల్లిఖార్జున స్వామిని దర్శించుకున్నారు. అనంతరం అక్కడే ఉన్న శక్తిపీఠంలోని భ్రమరాంబ అమ్మవారిని దర్శించి.. వేదపండితుల ఆశీర్వచనాలను తీసుకున్నారు. శ్రీశైలంలోని శివాజీ స్ఫూర్తి కేంద్రానికి వెళ్లిన ప్రధాని మోదీ సహా సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ వెళ్లారు. స్ఫూర్తి కేంద్రంలోని దర్బార్ హాల్, ధాన్య మందిరాన్ని ప్రధాని సందర్శించారు.

# నెంబర్ వన్‌గా ఆంధ్రప్రదేశ్

కల్యాణ్ హాజరయ్యారు.

### ఇక్కడి ప్రజలంటే ఆయనకు ప్రేమ

ఆంధ్రప్రదేశ్ అన్నా, ఇక్కడి ప్రజలు అన్నా ప్రధాని మోదీజీకి అపారమైన ప్రేమ. 16 నెలల్లో నాలుగుసార్లు రాష్ట్రానికి వచ్చారు, మనం అడిగిన అన్ని కోరికలు తీరుస్తున్నారు. ఆంధ్రప్రదేశ్ అభివృద్ధిలో నంబర్ వన్ కావాలంటే ప్రభుత్వ కొనసాగింపు చాలా అవసరం. గుజరాత్ లో ప్రభుత్వ కొనసాగింపు వల్లే ఆ రాష్ట్రం అభివృద్ధి చెందింది. స్థిరమైన అభివృద్ధి సాధించాలంటే ప్రభుత్వ కొనసాగింపు అనేది ముఖ్యం. ప్రధాని నరేంద్ర మోదీ వరుసగా మూడుసార్లు ప్రధాని కావడం వల్లే ప్రపంచంలో 10 నుంచి 4వ అతి పెద్ద ఎకానమీగా అభివృద్ధి చెందింది. సంక్షేమం - అభివృద్ధి ప్రజా ప్రభుత్వానికి జోడెద్దుల బండి లాంటివి, కూటమి ప్రభుత్వాన్ని కొనసాగిస్తే ఏపీ అన్ని రంగాల్లో నంబర్ వన్ కావడం గ్యారంటీ. పవర్ ఫుల్ పీపుల్ మేక్స్ పవర్ ప్లేసెస్. పౌరుషాల గడ్డ ఉమ్మడి కర్నూలు జిల్లా. బ్రిటీష్ వాళ్ళను గడగడ లాడించిన ఉయ్యాలవాడ నరసింహా రెడ్డి గారు, ముత్తుకూరు గౌడప్ప గారు జన్మించిన గొప్ప నేల ఉమ్మడి కర్నూలు జిల్లా. కర్నూలు జిల్లా ప్రజల రాజసం కొండారెడ్డి బురుజు.

### రెండు పండుగలు ఒకేసారి!

సూపర్ జీఎస్టీ %-% సూపర్ సేవింగ్స్ తో దసరా, దీపావళి కలిపి ఒకేసారి వచ్చినట్లుగా ఉంది. అలాంటి సూపర్ పండుగను 140 కోట్ల ప్రజలకు అందించారు మన ప్రధాని నమో. పేద, మధ్య తరగతి ప్రజల పై పన్నుల భారం తగ్గించారు. ట్యాక్స్ తగ్గడం వలన ఒక్కో పేద, మధ్య తరగతి కుటుంబానికి ఏడాదికి 15 వేలు మిగులుతుంది. జీఎస్టీ తగ్గించాలని నిర్ణయం తీసుకున్నప్పుడు అధికారులు ప్రభుత్వానికి వేల కోట్ల నష్టం వస్తుందని చెప్పారు. ప్రభుత్వానికి నష్టం వచ్చినా పర్వాలేదు దేశానికి లాభం జరుగుతుందని నమో అన్నారు. నిత్యావసరాలు, విద్య, వైద్యం, వ్యవసాయం... ఇలా పేద, మధ్య తరగతి ప్రజలు ఉపయోగించే ప్రతి వస్తువు పై జీఎస్టీ తగ్గించారు. జీఎస్టీ తగ్గడంతో ప్రజలు పండగ చేసుకుంటున్నారు. పేద ప్రజల చిరునవ్వే మన నమోకి పండగ. పేద ప్రజల ఆనందమే మన నమోకి పండగ. పేదరికం లేని దేశమే మన నమో కల. జీఎస్టీ తగ్గించాలని ప్రధాని నిర్ణయం తీసుకున్న తరువాత మన ఫైనాన్స్ మంత్రి కేశవ్ వచ్చి దాదాపు 8 వేల కోట్లు నష్టపోతామని ముఖ్యమంత్రి చంద్రబాబు గారికి చెప్పారు. ప్రభుత్వానికి నష్టం వచ్చినా పర్వాలేదు ... పేద ప్రజలకు 8 వేల కోట్ల లాభం జరుగుతుంది కదా అని సీఎం అన్నారు. నమో ఏ నిర్ణయం తీసుకున్నా అది ప్రజల మంచి కోసమే, దానికి చంద్రబాబు గారు సంపూర్ణ మద్దతు ఇస్తున్నారు.

### మూడు అంశాల్లో క్లారిటీ కావాలని అడిగారు

కేంద్రంలో మన నమో ... రాష్ట్రంలో మన సీబీఎన్. ఇది డబుల్ ఇంజిన్ సర్కార్ కాదు డబుల్ ఇంజిన్ బుల్లెట్ ట్రైన్. ప్రధాని సహాయంతో విశాఖ ఉక్కును కాపాడుకున్నాం. విశాఖలో రైల్వే జోన్ ఏర్పాటు చేసుకున్నాం. పోలవరం పనులు వేగవంతం అయ్యాయి. అమరావతి పనులు వేగంగా జరగడానికి, కర్నూలులో హై కోర్టు బెంచ్ ఏర్పాటుకు సహకరిస్తున్నారు. ఆర్సెల్లార్ మిట్టల్ స్టీల్ ప్లాంట్ రాష్ట్రం లో ఏర్పాటు చెయ్యమని కంపెనీ వాళ్లను కోరినప్పుడు వాళ్లు మాకు మూడు అంశాల్లో క్లారిటీ కావాలని అడిగారు. వెంటనే మన ముఖ్యమంత్రి ప్రధానిని కలిసి చెప్పిన వెంటనే ఆయన దానికి అంగీకరించారు. నమో సహకారం వల్లే భారత్ లో అతి పెద్ద స్టీల్ ప్లాంట్ ఆంధ్రప్రదేశ్ కు వచ్చింది. గూగుల్, స్పేస్ సిటీ , డ్రోన్ సిటీ, కొప్పర్తి, ఓర్వకల్ ఇండస్ట్రియల్ నోడ్, బల్క్ డ్రగ్ పార్క్ ఏర్పాటుకు కేంద్రం సహకరిస్తోంది. దట్ ఈజ్ ద పవర్ ఆఫ్ డబుల్ ఇంజన్ బుల్లెట్ సర్కార్.

### దానికి ప్రత్యామ్నాయం లేదు... వాళ్లకు దిమ్మదిరిగిపోయింది!

నమో అంటే విక్టరీ. ఆయన ఏ కార్యక్రమం ప్రారంభించినా విజయమే. గుజరాత్ ముఖ్యమంత్రిగా, భారత దేశానికి ప్రధానిగా నమో 25 ఏళ్ళు పూర్తి చేసుకున్నారు. కష్టపడి పనిచేయడానికి ప్రత్యామ్నాయం లేదు. 25 ఏళ్లు అధికారంలో ఉన్నా మన నమో మొదటి రోజు ఎంత కష్టపడ్డారో ఇప్పటికీ అంతే హార్డ్ వర్క్ చేస్తూనే ఉన్నారు. గుజరాత్ ను పవర్ ఫుల్ స్టేట్ గా మార్చారు. ఇప్పుడు భారత దేశాన్ని సూపర్ పవర్ గా మారుస్తున్నారు. గతంలో ఉగ్రవాద దాడులు జరిగినప్పుడు. మన దేశ ప్రభుత్వాలు యూఎన్ దగ్గరకో, ఇతర దేశాల దగ్గరకో వెళ్లి సాయం కోరేవారు. మన నమో రూటే సెపరేటు. పహల్గాంలో నమో కొట్టిన దెబ్బకి పాకిస్థాన్ దిమ్మ తిరిగిపోయింది. అమెరికా ట్యాక్సులు పెంచితే పెద్ద పెద్ద దేశాలు కూడా వణికిపోయాయి. నమో ఆత్మనిర్భర్ భారత్ వంటి కార్యక్రమాలతో ధైర్యంగా ముందుకు సాగుతున్నారు. నమోకి దేశ ప్రజలు అంటే నమ్మకం.. మనకి నమో అంటే నమ్మకం. ఆ నమ్మకమే దేశాన్ని, రాష్ట్రాన్ని ప్రగతిపథంలో నడిపిస్తోందని మంత్రి నారా లోకేశ్ పేర్కొన్నారు.

# లండన్‌కు చంద్రబాబు

పర్యటన మూడు రోజుల పాటు కొనసాగనుంది. ఈ సందర్భంగా ఆయన పలువురు ప్రముఖ పారిశ్రామికవేత్తలు, అంతర్జాతీయ పెట్టుబడిదారులతో సమావేశం కానున్నారు. రాష్ట్రంలో పెట్టుబడులకు ఉన్న సానుకూల వాతావరణాన్ని, ప్రభుత్వ విధానాలను, అందుబాటులో ఉన్న అవకాశాలను వారికి వివరించనున్నారు. వచ్చే నెల విశాఖపట్నంలో జరగబోయే సీఐఐ పారిశ్రామిక సదస్సు ద్వారా రాష్ట్రానికి పెద్ద ఎత్తున పెట్టుబడులు వస్తాయని ప్రభుత్వం అంచనా వేస్తోంది. ఈ నేపథ్యంలో, సదస్సుకు ముందే కీలకమైన పారిశ్రామికవేత్తలను కలిసి ఏపీకి ఆహ్వానించాలని ముఖ్యమంత్రి నిర్ణయించారు. తన లండన్ పర్యటనలో భాగంగా అక్కడి పారిశ్రామిక దిగ్గజాలను విశాఖ సదస్సుకు ప్రత్యేకంగా ఆహ్వానించనున్నారు. ఈ ముందస్తు పర్యటన సీఐఐ సదస్సు విజయవంతం కావడానికి, రాష్ట్రానికి భారీగా పెట్టుబడులు తీసుకురావడానికి దోహదపడుతుందని అధికారులు భావిస్తున్నారు.

### థాంక్యూ మోదీ గారూ!...

ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ సాదరంగా వీడ్కోలు పలికారు. దీనిపై సీఎం చంద్రబాబు సోషల్ మీడియాలో స్పందించారు. వివిధ రంగాలలో రాష్ట్ర సమగ్రాభివృద్ధిని లక్ష్యంగా చేసుకుని ఈ ప్రాజెక్టులను ప్రారంభించినట్టు వెల్లడించారు. పరిశ్రమలు, విద్యుత్, రోడ్లు, రైల్వేలు, రక్షణ రంగ ఉత్పత్తులతో పాటు పెట్రోలియం, సహజ వాయువు వంటి కీలక రంగాలను బలోపేతం చేసే దిశగా ఈ పనులు రూపుదిద్దుకోనున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమాల ద్వారా రాష్ట్రంలో మౌలిక సదుపాయాలను పటిష్ఠం చేయడం, పారిశ్రామిక ప్రగతిని వేగవంతం చేయడం, అన్ని ప్రాంతాల మధ్య సమతుల్య ఆర్థిక అభివృద్ధిని సాధించడం లక్ష్యంగా పెట్టుకున్నట్లు వివరించారు. ఇది ఆంధ్రప్రదేశ్ ప్రజలకు, ముఖ్యంగా రాయలసీమ వాసులకు ఎంతో సంతోషకరమైన రోజని అభివర్ణించారు. రాష్ట్రంలో కీలక ప్రాజెక్టులకు శంకుస్థాపన చేసినందుకు ప్రధాని నరేంద్ర మోదీకి ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ ప్రాజెక్టులు రాష్ట్ర సమగ్రాభివృద్ధికి ఎంతగానో దోహదపడతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రధాని తన పర్యటనను ముగించుకుని తిరిగి వెళుతున్న సందర్భంగా, ఓర్వకల్లు విమానాశ్రయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ తో పాటు పలువురు ఇతర నాయకులు, అధికారులు ఆయనకు ఘనంగా వీడ్కోలు పలికారు.

# దీపావళికి ముందే ఢిల్లీలో డేంజర్ బెల్స్..

స్థాయికి పడిపోవడంతో ప్రజలు ఉక్కిరిబిక్కిరవుతున్నారు. గురువారం ఉదయం నాటికి ఢిల్లీ-జాతీయ రాజధాని ప్రాంతం (ఎన్‌సీఆర్) వ్యాప్తంగా వాయు కాలుష్యం 'చాలా ప్రమాదకరం' కేటగిరీకి చేరింది. ఈ పరిస్థితి తీవ్రమైన ప్రజారోగ్య సమస్యలకు దారితీస్తుందని నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గాలి నాణ్యత సూచీ (ఏక్యూఐ) 301 నుంచి 400 మధ్య ఉంటే దానిని 'చాలా ప్రమాదకరం'గా పరిగణిస్తారు. ప్రస్తుతం అనేక ప్రాంతాల్లో ఏక్యూఐ 300 మార్కును దాటింది. ఘజియాబాద్‌లోని లోనిలో అత్యధికంగా 339గా నమోదు కాగా, నోయిడా సెక్టార్ 125లో 358కి చేరింది. అదేవిధంగా, ఢిల్లీలోని ఆనంద్ విహార్ (335), వజీర్‌పూర్ (337) ప్రాంతాల్లో కూడా పరిస్థితి తీవ్రంగా ఉంది. విషమిస్తున్న వాయు కాలుష్యాన్ని అదుపులోకి తెచ్చేందుకు అధికారులు ఇప్పటికే రంగంలోకి దిగారు. గ్రేడెడ్ రెస్పాన్స్ యాక్షన్ ప్లాన్ (గ్రాప్) తొలి దశను అమలు చేశారు. దీని కింద, నిర్మాణ, కూల్చివేత పనులను నిలిపివేయడం, డీజిల్ జనరేటర్ల వాడకంపై నిషేధం వంటి ఆంక్షలు విధించారు. కాలుష్యం మరింత పెరిగితే రెండో దశ కింద మరిన్ని కఠినమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వాతావరణంలో ఓజోన్, పీఎం10 రేణువుల సాంద్రత పెరగడమే ఈ కాలుష్యానికి ప్రధాన కారణమని నిపుణులు చెబుతున్నారు. గాలి వేగం తక్కువగా ఉండటం, ఉష్ణోగ్రతల్లో మార్పుల వల్ల కాలుష్య కారకాలు గాలిలోనే నిలిచిపోతున్నాయని వారు విశ్లేషిస్తున్నారు. ఈ తరహా గాలిని పీల్చడం వల్ల పిల్లలు, వృద్ధులు, శ్వాసకోశ, గుండె సంబంధిత వ్యాధులు ఉన్నవారికి తీవ్రమైన ఆరోగ్య సమస్యలు తలెత్తుతాయని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఈ నేపథ్యంలో, ప్రజలు వీలైనంత వరకు బయటకు వెళ్లవద్దని, ఒకవేళ వెళ్లాల్సి వస్తే మాస్కులు ధరించాలని అధికారులు సూచిస్తున్నారు. ఇళ్లలో ఎయిర్ ప్యూరిఫైయర్లు వాడటం మంచిదని చెబుతున్నారు. కాలుష్య నియంత్రణ చర్యలకు ప్రజలు సహకరించాలని ప్రభుత్వం విజ్ఞప్తి చేసింది.

తెలుగురాష్ట్రం దినపత్రిక

## ఆయిల్ పామ్ రైతులకు వారంలో
# పేమెంట్స్ చెల్లించాలి..

**కాటాల వద్ద గెలలు ఏరివేత ఆపాలి..**

**ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా నాయకులు డిమాండ్..**



**జీలుగుమిల్లి అక్టోబర్16:(తెలుగు రాష్ట్రం ప్రతినిధి):** ఆయిల్ పామ్ రైతులు గెలలు తోలిన వారంలో పేమెంట్స్ చెల్లించాలని, కాటాల వద్ద గెలలు ఏరివేత ఆపాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా నాయకులు డిమాండ్ చేశారు. గురువారం దర్భ గూడెం గ్రామంలో పర్యటించి ఆయిల్ పామ్ తోటల్లో గెలలు పరిశీలించి రైతులను అడిగి సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు కట్టా భాస్కరరావు, జిల్లా కార్యదర్శి కె.శ్రీనివాస్, జిల్లా ఉపాధ్యక్షులు సిరి బత్తుల సీతారామయ్య, జిల్లా సహాయ కార్యదర్శి బొడ్డు రాంబాబు, మండల అధ్యక్షులు దాసరి జానకిరామరెడ్డి మాట్లాడారు. రైతులు పామాయిల్ గెలలు తోలిన 15 రోజులు వరకు పేమెంట్స్ చెల్లించడం లేదని ఫలితంగా రైతులు ఇబ్బంది పడుతున్నారని చెప్పారు. నవభారత్ ఫ్యాక్టరీ పరిధిలో గెలలు తోలిన మరుసటి రోజు పేమెంట్స్ చెల్లించాలంటే టన్నుకు వంద రూపాయలు వసూలు చేయడం తగదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం, ఉద్యాన శాఖ జోక్యం చేసుకుని అన్ని ఫ్యాక్టరీల పరిధిలో వారం రోజుల్లోపుగా రైతులకు పేమెంట్స్ చెల్లించేలా చర్యలు చేపట్టాలని కోరారు. రైతులు తెచ్చిన పామాయిల్ గెలలను పచ్చి గెలల పేరుతో కాటాల వద్ద అన్ని ఫ్యాక్టరీలో యాజమాన్యాలు గెలలు ఏరి వేయడం ఆపాలని కోరారు. ఈనెల 30,31 తేదీల్లో జంగారెడ్డిగూడెంలో జరుగుతున్న ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా మహాసభలను విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు.

# రహదారి సౌకర్యం కల్పించండి... మహాప్రభో!

**మహిళలతో కలిసి దండాలు పెడుతున్న జర్రెల సర్పంచ్ నాగరాజు.**

**వంతెన కొట్టుకుపోవడంతో రాకపోకలు స్తంభం-గ్రామస్తుల ఆవేదన.**





**చింతపల్లి/జీకే వీధి అక్టోబర్ 16 (తెలుగు రాష్ట్రం ప్రతినిధి):** మా ఊరికి రహదారి కావాలి మహాప్రభో! అంటూ జర్రెల కొత్తూరు గ్రామ ప్రజలు మోకాళ్లపై కూర్చుని దండాలు పెట్టారు. అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్తవీధి మండలం జర్రెల పంచాయతీ పరిధిలోని జర్రెల కొత్తూరు వంతెన ఇటీవల కురిసిన భారీ వర్షాలతో కొట్టుకుపోవడంతో గ్రామం పూర్తిగా బయటి ప్రపంచంతో తెగిపోయింది. రహదారి, వంతెన సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేస్తూ పంచాయతీ సర్పంచ్ వీరోజి నాగరాజు గ్రామ మహిళలతో కలిసి గురువారం నాడు మోకాళ్లపై కూర్చుని జిల్లా అధికారులకు దండాలు పెట్టారు. ఈ దృశ్యం చూసిన వారంతా మానసికంగా కదిలిపోయారు. జర్రెల కొత్తూరు ప్రజలు పలుమార్లు అధికారులు, జిల్లా కలెక్టర్ దృష్టికి ఈ సమస్యను తీసుకెళ్లినా స్పందన రాలేదు. వర్షాకాలం వస్తే వాగు ఉప్పొంగిపోవడంతో గ్రామం మొత్తంగా బాహ్యప్రపంచం నుండి వేరుపడిపోతుంది. నిత్యావసర సరుకులు తెచ్చుకోవడం, వైద్యసేవలు పొందడం అసాధ్యం అవుతోందన్నారు. బ్రిడ్జి లేకపోవడంతో రోగులను ఆసుపత్రికి తరలించడం డోలీల మీదే జరుగుతోంది. అంబులెన్స్ గ్రామంలోకి రావడం సాధ్యం కాదు. గర్భిణీ స్త్రీలు, వృద్ధులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. విద్యార్థులు పాఠశాలకు వెళ్లలేక వెనుకబడుతున్నారు. గృహనిర్మాణ పనులు నిలిచిపోయాయన్నారు. గ్రామ ప్రజల కష్టాలు తీరాలని పంచాయతీ నిధులతో తాత్కాలికంగా తూరలు వేసి, వాటిపై మట్టి పోసి వాహనాలకు రాకపోకలు కల్పించాం. ఇది శాశ్వత పరిష్కారం కాదు. జిల్లా కలెక్టర్, ఐటిడిఎ అధికారులు తక్షణమే స్పందించి శాశ్వత వంతెన నిర్మాణం చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ మండల ప్రధాన కార్యదర్శి పొత్తూరు విష్ణుమూర్తి, పిసా ఉపాధ్యక్షుడు చిక్కుడు అశోక్, కూటమి నాయకులు సంతోష్, రామచంద్రరావు, వైసీపీ నాయకులు చిన్నబ్బాయి, స్వామినాధం, వార్డు సభ్యులు భగవాన్, సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు. పార్టీ తేడాలు పక్కన పెట్టి గ్రామ అభివృద్ధి కోసం అందరూ ఏకమైందన్న దృశ్యం స్ఫూర్తిదాయకంగా నిలిచింది.

# నేడు విద్యుత్ అంతరాయం

**ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ బి. వెంకట రమణ**



**ఎటపాక , అక్టోబర్ 16 (తెలుగురాష్ట్రం విలేఖరి):** ఎటపాక విద్యుత్ సబ్ స్టేషన్ రాజుపేట ఫీడర్ కు సంబంధించిన లెవన్ కేవీ విద్యుత్ లైన్ లో ఉన్న చెట్ల కొమ్మలు తొలగించే కార్యక్రమంలో భాగంగా శుక్రవారం ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 1:00 గంటల వరకు ఎటపాక, రాజుపేట, మేడువాయి బుజ్జిగొప్ప, గంగవరం, చెన్నంపేట, చింతలగూడెం, సీతంపేట, గుండువారిగూడెం, పిచ్చుకలపాడు, చదలవాడ గ్రామాలకు విద్యుత్ అంతరాయం ఏర్పడుతుందని, ప్రజలు వినియోగదారులు విద్యుత్ అంతరాయానికి సహకరించగలరని విద్యుత్ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ బి. వెంకట రమణ రంపచోడవరం వారు ప్రకటనలో తెలిపారు.

# ఇది చెరువు కాదు...ఎంపీడీవో కార్యాలయ ఆవరణం!

- చింతపల్లి మండల పరిషత్ కార్యాలయం వెనుక మురుగు నీటి చెరువులు%-%అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనం.
- దోమల ఉధృతి, దుర్వాసనతో సిబ్బంది%-%ప్రజాప్రతినిధులు ఇబ్బందులు.
- బర్రెలు, పందులు నీటిలో పొర్లుతున్న దృశ్యాలు%-%ప్రజల ఆగ్రహం వెల్లువెత్తింది.
- మండల కేంద్రం ఇంత చెత్తగా ఉంటే పంచాయతీలు ఎలా ఉంటాయి? ప్రజల ప్రశ్న.
- మురుగునీరు తొలగించి ప్రాంతాన్ని శుభ్రపరచాలని స్థానికుల డిమాండ్.





**చింతపల్లి, అక్టోబర్ 16 (తెలుగు రాష్ట్రం ప్రతినిధి):** ఇది చెరువు కాదు...అల్లూరి సీతారామరాజు జిల్లా చింతపల్లి మండల ఎంపీడీవో కార్యాలయ ప్రాంగణం వెనుక భాగం! ప్రతి వర్షం తర్వాత ఇక్కడ నిలిచిపోయిన నీరు, చెత్త, మురుగుతో కలిసి ఇప్పుడు చెరువులా మారిపోయింది. నిల్వ నీటితో దోమల ఉధృతి పెరిగిపోవడంతో కార్యాలయానికి వచ్చే సిబ్బంది, ప్రజాప్రతినిధులు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు. మండల పరిషత్ కార్యాలయం వంటి ముఖ్యమైన ప్రభుత్వ కార్యాలయం పరిసరాలు ఇలా చెత్తతో నిండిపోవడం, అధికారుల నిర్లక్ష్యానికి అద్దం పడుతోంది. ఎంపీడీవో కార్యాలయం వెనుక ఉన్న ఖాళీ స్థలాన్ని ఎప్పుడూ శుభ్రం చేయకపోవడం, నీరు వెళ్లే డ్రెయినేజీ లేకపోవడం వల్ల వర్షపు నీరు నిలిచి మురుగు చెరువులా మారిపోయిందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రామస్థులు మాట్లాడుతూ ఇది చెరువు కాదు ఎంపీడీవో కార్యాలయం ప్రాంగణం! ప్రజలకు సేవలు అందించే కేంద్రం ఇలా ఉంటే, గ్రామ పంచాయతీ స్థాయి పరిశుభ్రత పరిస్థితి ఎలా ఉంటుందో ఊహించండి అని మండిపడుతున్నారు. ఈ స్థలంలో ప్రభుత్వ పథకాలు, సంక్షేమ అభివృద్ధి, ప్రజలకు



ఉపయోగపడే విధంగా భారీ బహిరంగ సభలు ఈ స్థలంలో నిర్వహిస్తుంటారు. ఇంకా ఆశ్చర్యకర విషయం ఏమిటంటే ఇదే ప్రాంగణంలోనే ఆగస్టు 15, జనవరి 26 వంటి జాతీయ పండుగల సందర్భంగా జాతీయ జెండా ఎగురవేయడం జరుగుతుంది. ప్రస్తుతం ఆ స్థలం మురుగుతో నిండిపోవడం వల్ల అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. ఈ ప్రదేశం పక్కనే బర్రెలు, పందులు పొర్లుతుండడం వల్ల చెత్త చిత్తడిగా మారి, బురదగా తయారయి మరింత పేరుకుపోతుంది. దుర్వాసన, దోమలు, మురుగుతో ఆ ప్రాంతం దుర్భరంగా మారిందని కార్యాలయ సిబ్బంది చెబుతున్నారు. వాహనాలు నిలిపేందుకు సైతం ఇబ్బందులు ఎదురవుతున్నాయని వారు వాపోతున్నారు. ప్రజలు, ప్రజాప్రతినిధులు కలిసి అనేకసార్లు అధికారులకు సూచించినప్పటికీ ఇప్పటివరకు ఎటువంటి చర్యలు తీసుకోలేదని వారు పేర్కొన్నారు. మండల అధికారులు వెంటనే స్పందించి మురుగు నీటిని తొలగించి, స్థలాన్ని మట్టితో పూడ్చి శుభ్రపరచాలని, శానిటేషన్ విభాగం క్రమం తప్పకుండా పరిశుభ్రత కొనసాగించాలని వారు డిమాండ్ చేస్తున్నారు.

## జీఎస్టీ సంస్కరణలతో
# పేద, మధ్యతరగతి ప్రజలకు ఊరట

**ఆర్థిక మాంద్యం నేపథ్యంలో విప్లవాత్మక నిర్ణయం.**

**జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి, జిల్లా పరిషత్తు చైర్ పర్సన్ ఘంటా పద్మశ్రీ లు వాహనాల ర్యాలీకి జెండా ఊపి లాంఛనంగా ప్రారంభించారు.**





**ఏలూరు,అక్టోబర్16:(తెలుగు రాష్ట్రం ప్రతినిధి):** శాంతినగర్ నుండి గురువారం జిల్లా ట్రాన్స్ పోర్టు కార్యాలయ ఆధ్వర్యంలో పోలీసు పెట్రోల్ బంకునుండి పాత బస్టాండు వరకు ఆటోలు, మాక్సీ క్యాబ్ లు, మోటారు క్యాబ్ లు, చిన్న కార్లుతో ర్యాలీని జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి, జిల్లా పరిషత్తు చైర్ పర్సన్ ఘంటా పద్మశ్రీ లు జెండా ఊపి, ర్యాలీని లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి మాట్లాడుతూ జీఎస్టీ సంస్కరణలతో నిరుపేద, మధ్యతరగతి, ధనిక కుటుంబాలుతో సహా అందరికీ ఎంతో మేలు కలిగిందని అన్నారు. అందరికీ అవగాహన కల్పించాలని ఉద్దేశంతో జిల్లా పట్టణాలు నుండి గ్రామాలు వరకు ప్రతిరోజు ర్యాలీలు, సమావేశాలు నిర్వహిస్తున్నామని, అందులో భాగంగా ఈ రోజు వాహనాలు ర్యాలీని ప్రారంభించామని అన్నారు. ఆర్ధిక మాంద్యం నెలకొన్న తరుణంలో జీఎస్టీ నాలుగు స్లాబులను రెండుకి కుదించి, కొన్ని వస్తువులపై జీఎస్టీ తగ్గించడం, కొన్నింటిపై రద్దుచేయడం జరిగిందని తెలిపారు. ముఖ్యంగా కిరాణా సామాగ్రిపై గతంలో 18 శాతం, 12 శాతం , 5 శాతం జీఎస్టీ ఉండేదని, ఇప్పుడుకొన్నింటిపై 5శాతం , కొన్నింటిపై జీరో శాతం చేసినట్లు తెలిపారు. పిల్లలు వాడుకునే పెన్నులు, పెన్సులు, ఎరేజర్స్ వంటివాటి పై టాక్స్ లేదన్నారు. కొబ్బరి నూనె, టాల్కక్ పౌడర్ వంటివాటిపై టాక్స్ తగ్గించారని తెలిపారు. పేద మధ్య తరగతి వారికి నెలకు సుమారు రూ 12 వేలు వరకు ఆదా అయ్యేవిధంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తీసుకున్న నిర్ణయం ప్రజలు అందరికీ ఎంతో మేలు జరుగుతుందని ప్రతి కుటుంబం సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. జిల్లా పరిషత్తు చైర్ పర్సన్ ఘంటా పద్మశ్రీ మాట్లాడుతూ భారత ప్రధానమంత్రి నరేంద్రమోదీ తీసుకువచ్చిన జీఎస్టీ 2.0 సంస్కరణలను మొట్టమొదటి సరిగా మద్దతు తెల్పిన ఘనత రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వమేనని అన్నారు. కూటమి ప్రభుత్వం పేద, మధ్య తరగతి వర్గాలకు లబ్ధి చేకూర్చేలా ప్రారంభించిన సూపర్ జీఎస్టీ, సూపర్ సేవింగ్స్ కార్యక్రమాన్ని మరింతగా ప్రజల్లోకి తీసుకునివెళ్ళి జీఎస్టీ ఫలాలు అందరికీ అందేలా మనమంతా కృషి చేయవలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ సారథ్యంలో ఆర్థికపరిస్థితిని చక్కదిద్దుతూ ఒక పక్క ఇచ్చిన హామీలు అమలు చేస్తూ, మరోపక్క అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతోందని అన్నారు. దీనివలన ప్రజల జీవన ప్రమాణాలు మరింత పెరుగుతాయని అన్నారు. కార్యక్రమంలో ఉప రవాణా కమీషనరు షేక్ కరీం, వాణిజ్య పన్నుల శాఖ జాయింటు కమీషనరు నాగార్జున రావు, ఏలూరు నగరపాలక కమీషనరు ఏ.భానుప్రతాప్, కార్మిక శాఖ డిప్యూటీ కమీషనరు జి.నాగేశ్వరరావు, వివిధ శాఖలు అధికారులు, ఆటోలు, మాక్సీ క్యాబ్ లు, మోటారు క్యాబ్ లు, చిన్న కార్లు డ్రైవర్లు, తదితరులు పాల్గొన్నారు.

## వాడపల్లి దివ్యక్షేత్రం కొత్తపేట
# నియోజకవర్గ గర్వకారణం

**తిరుమల తరహాలో వాడపల్లి బ్రహ్మోత్సవాలు**

**కళ్యాణం లడ్డూను ఆవిష్కరించిన ఎమ్మెల్యే బండారు సత్యానందరావు**





**ఆత్రేయపురం అక్టోబర్ 16 ( తెలుగు రాష్ట్రం ):** వాడపల్లి దివ్యక్షేత్రం కొత్తపేట నియోజకవర్గంలో ఉండడం మనందరికీ గర్వకారణమని ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు. తిరుమల తరహాలో వాడపల్లి బ్రహ్మోత్సవాలు, వాహనసేవలు నిర్వహించడం ఆనందంగా ఉందన్నారు. స్వామివారి 13వ వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా గురువారం ఏడవ రోజున ఎమ్మెల్యే బండారు సత్యానందరావు స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయ చైర్మన్ ముదునూరి వెంకటరాజు, డిప్యూటీ కమిషనర్ నల్లం సూర్య చక్రధర్ రావు మేళతాళాలతో ఎమ్మెల్యేకు స్వాగతం పలికారు. తరువాత ఎమ్మెల్యే స్వామివారి అత్యంత ప్రీతిపాత్రమైన తిరుప్పావడ సేవలో పాల్గొన్నారు. ప్రతి గురువారం తిరుమలలో నిర్వహించే ఈ సేవ అత్యంత పుణ్యఫలప్రదమైనదని, స్వామివారిని శాంతి స్వరూపంగా కొలుస్తారని ఎమ్మెల్యే వివరించారు. అనంతరం ఆయన లక్ష తులసి పూజ, ప్రధాన హోమాలు, దిగ్దేవతా బలిహరణ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. తరువాత దేవస్థానం నూతనంగా తీసుకువచ్చిన కళ్యాణం లడ్డూను ఎమ్మెల్యే బండారు సత్యానందరావు ఆవిష్కరించారు. రూ.100 విలువతో, 450 గ్రాముల బరువుతో ఈ మహాలడ్డు భక్తులకు నేటి నుంచే అందుబాటులో ఉంటుందని తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, వాడపల్లి అభివృద్ధికి ప్రభుత్వం అన్ని విధాల కృషి చేస్తోందన్నారు. ప్రసాద్ స్కీం, ఓఎన్జీసీ, రుడా తదితర సంస్థల నిధులతో వాడపల్లిని మరింత దివ్యక్షేత్రంగా తీర్చిదిద్దే ప్రయత్నాలు చేస్తున్నామని చెప్పారు. తిరుమల తరహాలోనే వాడపల్లిలో అన్ని రకాల వాహనసేవలతో బ్రహ్మోత్సవాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా 90 టాయిలెట్లు, పార్కింగ్ సౌకర్యం, తాగునీరు, అన్నప్రసాదం వంటి ఏర్పాట్లు చేసినట్లు వివరించారు. శానిటేషన్ పనులు సమర్థవంతంగా నిర్వహిస్తున్నామని చెప్పారు. గతంలో స్వామివారి దర్శనానికి గంటల కొద్దీ సమయం పట్టేదని, ప్రస్తుతం ఒక గంటలోనే అన్ని రకాల దర్శనాలు పూర్తయ్యేలా చర్యలు తీసుకున్నామని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఆలయ అభివృద్ధి తమకు మొదటి ప్రాధాన్యతగా ఉందని, వాడపల్లిని రాష్ట్రంలోనే ఆధ్యాత్మిక కేంద్రంగా తీర్చిదిద్దే సంకల్పంతో ప్రభుత్వం పనిచేస్తోందని ఎమ్మెల్యే బండారు సత్యానందరావు తెలిపారు.

# జీఎస్టీ 2.0తో రవాణా రంగానికి సూపర్ గిఫ్ట్

## ఎమ్మెల్యే బండారు సత్యానందరావు



**రావులపాలెం, అక్టోబర్ 16 ( తెలుగు రాష్ట్రం ):** జీఎస్టీ 2.0 సంస్కరణలతో రవాణా మరియు లాజిస్టిక్స్ రంగాలకు ప్రభుత్వం సూపర్ గిఫ్ట్ ఇచ్చిందని ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు. గురువారం స్థానిక క్యాంపు కార్యాలయం వద్ద ఆటో, క్యాబ్, మాక్సీ వ్యాన్ డ్రైవర్లు నిర్వహించిన భారీ ర్యాలీలో ఆయన పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన ఇన్‌చార్జ్ బండారు శ్రీనివాస్, ఆర్టీఓ శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 4,320 కిలోమీటర్ల కొత్త రహదారులు నిర్మించామన్నారు. గత ప్రభుత్వ కాలంలో ధ్వంసమైన రోడ్లను పునరుద్ధరించామని తెలిపారు. ఆటో డ్రైవర్ల సేవా పథకం కింద అర్హులందరికీ రూ.15,000 చొప్పున వారి ఖాతాల్లో జమ చేసినట్లు గుర్తుచేశారు. నూతనంగా అమలులోకి వచ్చిన జీఎస్టీ 2.0తో వాహనాల కొనుగోలు, నిర్వహణ ఖర్చులు గణనీయంగా తగ్గాయని చెప్పారు. దీనివల్ల డ్రైవర్లు, వినియోగదారులు లబ్ధి పొందనున్నారని ఎమ్మెల్యే వివరించారు. జీఎస్టీ 2.0లో పలు సవరణలు చేయబడ్డాయని తెలిపారు. వాటిలో బస్సులు, మినీ బస్సులు, సరుకు వాహనాలు: 28% నుండి ది18%లికి తగ్గింపు ట్రాక్టర్లు: 12% నుండి ది5%లికి తగ్గింపు విడి భాగాలు, ఉపకరణాలు: 28% నుండి ది18%లికి తగ్గింపు రవాణా సేవలు, వాహన అద్దెలు: 12% నుండి ది5%లికి తగ్గింపు థర్డ్ పార్టీ బీమా: 12% నుండి ది5%లికి తగ్గింపు ఈ మార్పులు రవాణా రంగానికి ఊపిరి పోసే విధంగా ఉన్నాయని, దేశవ్యాప్తంగా ఇది డ్రైవర్లకు ఊరట కలిగించే సంస్కరణగా నిలుస్తుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ప్రతి డ్రైవర్ జీఎస్టీ 2.0 వివరాలను తెలుసుకుని, లబ్ధి పొందే విధంగా అవగాహన పెంపొందించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గుత్తుల రాంబాబు, ఈదాల సత్యనారాయణమూర్తి, చిన్నం శ్రీనివాసరెడ్డి, కొప్పిశెట్టి ప్రసాద్, తోట స్వామి తదితరులు పాల్గొన్నారు.

## క్యూఆర్ కోడ్‌తో నకిలీ మద్యానికి స్వస్తి పలకండి!

**మద్యం వినియోగదారుల భద్రతకు ఏపీ ఎక్సైజ్ సురక్ష' యాప్.**

**చింతపల్లి ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ సీఐ కుర్మారావు.**



**చింతపల్లి, అక్టోబర్ 16 (తెలుగు రాష్ట్రం ప్రతినిధి):** రాష్ట్రవ్యాప్తంగా నకిలీ మద్యం తయారీ, విక్రయాలను అరికట్టేందుకు ప్రభుత్వం సాంకేతిక ఆధారిత చర్యలను చేపట్టింది. మద్యం వినియోగదారుల భద్రతను కాపాడేందుకు రూపొందించిన 'ఏపీ ఎక్సైజ్ సురక్ష' యాప్‌ను ప్రజలు విస్తృతంగా వినియోగించుకోవాలని ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ సీఐ జె. కుర్మారావు సూచించారు. ఈ యాప్ ద్వారా వినియోగదారులు ఐఎంఎల్ బాటిల్‌పై ఉన్న క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయగానే, ఆ బాటిల్‌కు సంబంధించిన వివరాలు తయారీ సంస్థ పేరు, బ్యాచ్ నంబర్, తయారీ స్థలం, పంపిణీ ప్రాంతం, ధర వివరాలు మొదలైనవి మొబైల్ స్క్రీన్‌పై ప్రత్యక్షమవుతాయని ఆయన వివరించారు. ఒకవేళ నకిలీ మద్యం అయితే వివరాలు కనుగొనబడలేదు అని స్పష్టంగా చూపిస్తుందని ఆయన తెలిపారు. స్కాన్ చేసిన సమాచారం నేరుగా జిల్లా, రాష్ట్రస్థాయి ఎక్సైజ్ అధికారుల కంట్రోల్ రూమ్ డేటాబేస్‌కి పంపబడుతుందనీ, తద్వారా నకిలీ మద్యం తయారీ, రవాణా, విక్రయాలపై తక్షణ చర్యలు తీసుకునే అవకాశం ఉంటుందని చెప్పారు. నకిలీ మద్యం వల్ల ప్రజల ఆరోగ్యానికి, ప్రభుత్వ ఆదాయానికి తీవ్ర నష్టం జరుగుతుందని, ఈ యాప్ వినియోగం ద్వారా ఆ సమస్యను సమూలంగా నివారించవచ్చని ఆయన పేర్కొన్నారు. ఇకపై మద్యం దుకాణాల్లో నకిలీ మద్యం ఉందనే అపోహలు, వదంతులు సృష్టించే అవకాశం లేకుండా పోతుందని ఆయన స్పష్టం చేశారు. ప్రజలు గూగుల్ ప్లే స్టోర్‌లో లభించే %ఖుజూ జుఇఎంఅవ రాబత్ఝునెంప్లు% యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకుని, ప్రతి సారి మద్యం కొనుగోలు సమయంలో క్యూఆర్ కోడ్ స్కాన్ చేయడం అలవాటు చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. సోషల్ మీడియా ద్వారా నకిలీ వీడియోలు, తప్పుడు ప్రచారాలు చేస్తే చట్టపరమైన కఠిన చర్యలు తప్పవు అని ఆయన హెచ్చరించారు. ప్రజల సహకారంతో మద్యం వ్యాపారంలో పారదర్శకతను, భద్రతను స్థాపించడం తమ లక్ష్యమని సీఐ కుర్మారావు తెలిపారు.

## నారావారి సారా ఏరులై పారుతుంది

**మహిళల మాంగల్యాలతో ఆటలాడుకుంటే కూటమి ప్రభుత్వం కొట్టుకుపోతుంది**

**చంద్రబాబు అవినీతి గుర్రంలా పరిగెడుతుంది - చిర్ల జగ్గిరెడ్డి**




**రావులపాలెం, అక్టోబర్ 16 ( తెలుగు రాష్ట్రం )**

ప్రస్తుతం రాష్ట్రంలో నారావారి సారా ఏరులై పారుతుందని, కల్తీ మద్యం వ్యాపారం ద్వారా మహిళల మాంగల్యాలతో చంద్రబాబు నాయుడు ఆటలాడుకుంటున్నారని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిర్ల జగ్గిరెడ్డి ఆరోపించారు. రావులపాలెం మండల కేంద్రంలోని వైసీపీ క్యాంపు కార్యాలయంలో గురువారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా పార్లమెంట్ పరిశీలకురాలు జక్కంపూడి విజయలక్ష్మి, రాష్ట్ర కార్యదర్శులు కర్రి పాపారాయుడు, చింతలపాటి శ్రీనివాసరాజు, పాటి శివకుమార్, చెల్లుబోయిన శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు. జగ్గిరెడ్డి మాట్లాడుతూ, కల్తీ మద్యం కారణంగా ప్రజలు ప్రాణాలు కోల్పోతున్నారని, రాష్ట్రవ్యాప్తంగా అవినీతి బెల్ట్ షాపులు రాజకీయంగా ప్రోత్సాహం పొందుతున్నాయని అన్నారు. కొత్తపేట నియోజకవర్గంలోని బెల్ట్ షాపుల్లో అమ్మే బాటిళ్లపై "గుర్రపు బొమ్మ" వేసి అవినీతి గుర్రంలా పరిగెడుతున్నారని విమర్శించారు. ప్రభుత్వ అనుమతితో 190 రూపాయలకు దొరికే మద్యం, బండారు వారి బెల్ట్ షాపుల్లో 230 రూపాయలకు అమ్ముతున్నారు" అని ఆయన తీవ్రంగా ధ్వజమెత్తారు. అంతేకాకుండా, కొత్తపేట నియోజకవర్గంలో యూరియా దొరకకపోయినా, బండారు వారి బెల్ట్ షాపుల్లో మద్యం మాత్రం తప్పకుండా దొరుకుతోందని వ్యాఖ్యానించారు. మహిళల మాంగల్యాలతో ఆటలాడుకుంటే కూటమి ప్రభుత్వం కొట్టుకుపోతుంది" అని హెచ్చరించారు. రాష్ట్రంలోని కల్తీ మద్యం దందాపై ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. జగ్గిరెడ్డి మాట్లాడుతూ, "లై డిటెక్టర్ టెస్ట్‌కి జోగి రమేష్ సిద్ధమయ్యారు ు చంద్రబాబు, లోకేష్ మీరు సిద్ధమా?" అని సవాల్ విసిరారు. ఈ సమావేశంలో ముఖ్య నాయకులు, ప్రజా ప్రతినిధులు, పార్టీ కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## ఆలమూరును తూర్పు గోదావరి జిల్లాలో కలపాలి

**జేఏసీ ఆధ్వర్యంలో సమావేశం - కరపత్రాల ఆవిష్కరణ**

**ప్రజలు, ప్రజా ప్రతినిధులు, ఉద్యోగులు ఏకమై డిమాండ్**



**ఆలమూరు, అక్టోబర్ 16 ( తెలుగు రాష్ట్రం )**

ఆలమూరు మండలాన్ని తూర్పు గోదావరి జిల్లాలోని రాజమహేంద్రవరం పరిధిలో కలపాలనే డిమాండ్ బలంగా వినిపిస్తోంది. ఈ నేపథ్యంలో జేఏసీ ఆధ్వర్యంలో గురువారం మండల కేంద్రంలోని సమత కార్యాలయంలో సమావేశం జరిగింది. సమావేశంలో కార్యచరణకు సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించారు. సమావేశంలో మాట్లాడుతూ నాయకులు, ప్రజలు, ఉద్యోగులు అందరూ ముక్తకంఠంతో ఆలమూరు మండలాన్ని రాజమహేంద్రవరం జిల్లాలో కలపాలని కోరుకుంటున్నారని తెలిపారు. పక్క నియోజకవర్గమైన మండపేటను కోనసీమ జిల్లా నుండి వేరుచేసి రాజమహేంద్రవరంలో కలపాలనే ప్రతిపాదనను స్థానిక ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారని గుర్తుచేశారు. అలాగే, ఆలమూరు జేఏసీ నాయకులు మండల ప్రజా ప్రతినిధులు, ఉద్యోగులు, ప్రజా సంఘాల నేతలు కలిసి ప్రస్తుత కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు దృష్టికి ఈ ఆవేదనను తీసుకెళ్లాలని తీర్మానించారు. అమలాపురం జిల్లా కేంద్రానికి వెళ్లడంలో ఎదురవుతున్న ఇబ్బందులను వివరించి, మండలాన్ని రాజమహేంద్రవరంలో కలిపేలా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లవలసిందిగా ఎమ్మెల్యేను కోరాలని నిర్ణయించారు. ఈ నెల 27న తహసిల్దార్, ఆర్డీవో, జిల్లా కలెక్టర్‌లకు వినతిపత్రాలు అందజేసి తమ డిమాండ్‌ను అధికారికంగా తెలియజేయాలని సమావేశంలో నిర్ణయించారు. అంతిమంగా, ప్రభుత్వం తీసుకునే నిర్ణయం కీలకమని, అయితే నియోజకవర్గ ప్రజా ప్రతినిధిగా ఉన్న ఎమ్మెల్యే పూర్తి సహకారం అందించాలని కోరాలని జేఏసీ నాయకులు ఏకగ్రీవంగా తీర్మానించారు. సమావేశంలో జేఏసీ సభ్యులు నాతి కుమార్ రాజా, కొండే రామకృష్ణ, కొపనాతి శ్రీనివాసరావు, తాడి మధుసూదన్ రెడ్డి, యాళ్ల రవిరాజ్, కట్ట సత్య ప్రసాద్, మిద్దె పురుషోత్తం, తాడి రామకృష్ణారెడ్డి, శరబందు రాజు తదితరులు పాల్గొన్నారు.

## వరద బాధిత కుటుంబాలకు నిత్యావసర సరుకులు పంపిణీ







**వి ఆర్ పురం, అక్టోబర్ 16 (తెలుగురాష్ట్రం విలేఖరి):**

మండలంలోని స్థానిక నాయకుడు ములగల. వెంకటరమణ ఆధ్వర్యంలో వరద బాధితులకు నిత్యవసరాల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది .చిన్న మట్టపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని చింత రేగుపల్లి, గుండుగూడెం, అన్నవరం, చొక్కానపల్లి, వడ్డిగూడెం కాలనీ. కూనవరం మండలం ఉదయ భాస్కర్ కాలనీ గ్రామాలు వరదలకి మునగటంతో గత మూడు నెలలుగా రహదారులు బంద్ అయి పనులు లేక నాన్న ఇబ్బందులు పడ్డారని అది తెలుసుకున్న విశ్వ ప్రగామి వయోజన ఆధ్వర్యంలో కుటుంబానికి 2500 ఖర్చుతో గ్రామాల నాయకులు గ్రామ పెద్దల చేతుల మీదుగా మొత్తం 450 కుటుంబాలకు 25 కిలోల బిపిటి బియ్యం, 2 లీటర్ల శుద్ధి చేసిన నూనె, 2 కిలోల కందిపప్పు, 2 కిలోల చక్కెర, స్నానపు సబ్బులు, డిటర్జెంట్ సబ్బులు, 250 గ్రాముల టీ పొడి, 1 కిలో కారం, 100 గ్రాముల టూత్ పేస్ట్, పసుపు పొడి వంట కిరాణా సామాగ్రిని ట్రస్ట్ అందించింది ట్రస్ట్ ద్వారా పంపిణీ చేయడం జరిగింది. జి.శివా రెడ్డి జి.స్టీఫెన్, ఎం.నానాజీ పిసా కమిటీ సభ్యులు జయరాజు వారు మాట్లాడుతూ గత మూడు నెలలుగా దిగువన కురిసిన వర్షాలకు నదులు ఉప్పొంగటముతో శబరి గోదావరి సంగ్రామంలో వరదలు మండలాలలో గోదావరి పరివాహరిక ప్రాంతాలైన గ్రామాలను ముంపుకు గురవడంతో ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారని ప్రభుత్వం వారికి ఎలాంటి సౌకర్యాలు అందించలేదని వరదలు మరో పక్క వర్షాలు కురవడంతో పనులు లేక ఎటు వెళ్లలేని పరిస్థితి ఉందని ఇంతవరకు అధికారుల నుండి గాని ఎలాంటి సహాయం అందలేదని మీరు వచ్చి సరుకులు ఇవ్వటంతో బహు ఆనందంగా ఉందని వారు అన్నారు. మా పంచాయతీ నుండి మీకు ధన్యవాదాలు తెలియజేస్తున్నామని అన్నారు. కార్యక్రమంలో విశ్వప్రగామి సిబ్బంది మరియు ఎ.విజయ్ రావు వి ఆర్ పురం చర్చి పాస్టర్ డేవిడ్, పెద్దమటపల్లి స్థానిక సువార్తికుడు బోయేజ్, కోటూర్ పాస్టర్ మోజెస్, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## మామిడి వారి వివాహ వేడుకలో సందడి చేసిన మాజీ ఎమ్మెల్యే



**వి ఆర్ పురం, అక్టోబర్ 16 (తెలుగురాష్ట్రం విలేఖరి):**

అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం నియోజవర్గం వి ఆర్ పురం మండలం రేఖపల్లి వైస్సార్సీపీ సీనియర్ నాయకులు మామిడి రమణ మనవరాలు వివాహం సందర్భంగా వారి ఇంటి వద్ద నూతనవధువును అక్షింతలు వేసి ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే మరియు రంపచోడవరం నియోజవర్గ వైస్సార్సీపీ పార్టీ ఇంచార్జ్ నాగులపల్లి ధనలక్ష్మి , అనంతరం వారు మాట్లాడుతూ నూతన వధూవరులు కలకాలం చల్లగా ఉండాలని ఆ భగవంతుని కోరుకుంటున్నాను అన్నారు. ఎమ్మెల్యే వివాహ వేడుకల్లో పాల్గొనడంతో మండల నాయకులు, కార్యకర్తలు తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వి ఆర్ పురం మండల పార్టీ అధ్యక్షులు మాదిరెడ్డి సత్తిబాబు , చింతూరు మండల పార్టీ అధ్యక్షులు రామలింగారెడ్డి , చింతూరు జడ్పిటిసి మురళి , కోట్ల కృష్ణ , జిల్లా అధికార ప్రతినిధి బాలు , జిల్లా బీసీ ప్రెసిడెంట్ దాసు , రాష్ట్ర ఎస్సీ సెల్ గంగులు , వైస్ ఎంపీపీ ముత్యాల గౌతమ్ భవాని , ఎంపిటిసి బంధం విజయలక్ష్మి , జిల్లా ఆర్టిఐ విభాగం బొడ్డు సత్యనారాయణ, జిల్లా రైతు విభాగ ప్రెసిడెంట్ నోముల కొండలరావు, మండల సీనియర్ నాయకులు ఉమా , మండల కమిటీ నరేష్ , కాంతారావు , పెట్ట రాజు, కృష్ణార్జునరావు, జయరాజు, చిన్న రాజారావు, భరత మూర్తి, గంగాధర్ రావు , బత్తుల వెంకటేష్, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## మోటార్ సైకిళ్ల చోరీ కేసులో ముగ్గురు నిందితులు అరెస్ట్



**తాడేపల్లిగూడెం, అక్టోబర్16 (తెలుగురాష్ట్రం విలేకరి):**

మోటారు సైకిళ్ల అపహరణకు పాల్పడుతున్న ముగ్గురిని అరెస్ట్ చేసి, వారి నుంచి రూ రెండు లక్షల 75 వేల విలువ గల ఐదు బైకులను స్వాధీనం చేసుకున్నామని తాడేపల్లిగూడెం రూరల్ సిఐ బివి.రవి కుమార్ తెలిపారు. రూరల్ సర్కిల్ కార్యాలయంలో గురువారం సాయంత్రం విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెంటపాడు మండలంలోని రావిపాడులో బైక్ దొంగతనం జరిగిందంటూ బాధితుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎస్సై కె.సి.హెచ్.స్వామి దర్యాప్తు చేశారని చెప్పారు. చిలకంపాడు లాకులు సమీపంలో అనుమానాస్పదంగా తిరుగుతున్న ముగ్గురిని అదుపులోకి తీసుకుని విచారించగా వారు ఐదు బైకులు దొంగతనం చేశామని ఒప్పుకున్నారు. వీటితోపాటు గుడిలో హుండీని కూడా కొల్లగొట్టామని చెప్పారన్నారు. నిందితుల ముగ్గురిలో ఒకరు మైనర్ కావడంతో అతనిని జువైనల్ కోర్టుకి పంపి, మిగిలిన ఇద్దరిని అరెస్టు చేశామని తెలిపారు. నిందితులు తణుకుకు చెందిన ర్యాలీ లోకేష్, మానుపాటి దుర్గా ప్రసాదులుగా గుర్తించామన్నారు. కేసు చేదించిన పెంటపాడు ఎస్ఐ ను, అతనికి సహకరించిన కానిస్టేబుల్స్ అనిల్ కుమార్, మోహన్, నవీన్, హోంగార్డ్ వెంకటేశ్వరరావుని రూరల్ సీఐ రవికుమార్ ప్రత్యేకంగా అభినందించారు.

## వేతన బకాయిలు విడుదల చెయ్యండి



**జంగారెడ్డిగూడెం, అక్టోబర్ 16 (తెలుగురాష్ట్రం విలేఖరి):**

స్థానిక ఏరియా హాస్పిటల్ శానిటేషన్ కార్మికులు ఆందోళన చేపట్టారు.
బకాయి పడ్డ నాలుగు నెలల వేతనాలు విడుదల చేసేంతవరకు విధులు బహిష్కరిస్తామని జంగారెడ్డిగూడెం ఏరియా హాస్పిటల్ శానిటేషన్ కార్మికులు ఆందోళన చేపట్టారు. సానిటరీ వర్కర్స్ సమస్యలు పరిష్కరించాలని, పెండింగ్ వేతనాలు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ ఏపీ మెడికల్ కాంటాక్ట్ మరియు ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్ యూనియన్ ఏఐటీయూసీ ఆధ్వర్యంలో నాల్గవ రోజు గురువారం ఏరియా ఆసుపత్రి ఎదుట ధర్నా నిర్వహించి విధులు బహిష్కరించారు ఈ సందర్భంగా ఆ సంఘం గౌరవాధ్యక్షులు జంపన వెంకటరమణ రాజు, ఎఐటియుసి మండల కార్యదర్శి కుంచె వసంతరావు మాట్లాడుతూ సానిటరీ వర్కర్స్ కి గత నాలుగు నెలలుగా వేతనాలు ఇవ్వడం లేదని దీంతో కార్మికులు ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. పెండింగ్ వేతనాలు ఇవ్వాలని ,ఇతర సమస్యలు పరిష్కరించాలని వారు అన్నారు..చాలీచాలని వేతనాలతో కడు దుర్భరమైన పరిస్థితి ఎదుర్కొంటున్న పారిశుద్ధ కార్మికులకు , ప్రభుత్వానికి ఏజెన్సీల పేరిట దళారుల వ్యవస్థను కొనసాగించడం సహేతుకము కాదని , ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి పారిశుద్ధ్య కార్మికులు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యల్లో ఒకటైన కాంట్రాక్ట్ ఏజెన్సీను తొలగించి ప్రభుత్వమే ఔట్సోర్సింగ్ ఉద్యోగులుగా పరిగణించాలని ఆయన డిమాండ్ చేశారు. కాంట్రాక్టర్ దయాదాక్షిణ్యాలపై కార్మికుల జీవితాలు ఆధారపడి ఉన్నాయన్న విధంగా పరిస్థితి ఉందని, ఇది సరికాదని ఆయన అన్నారు. ఇప్పటికైనా కార్మికులకు ఇవ్వవలసిన నాలుగు నెలల పెండింగ్ వేతనాలను వెంటనే విడుదల చేయాలని, లేని పక్షంలో ఆంధోళన కార్యక్రమాలు మరింత ఉధృతం చేయడానికి సిద్ధంగా ఉండాలని కార్మికులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి నాయకులు వేముల రాజు,, మేరీ, ,దయామని, ప్రభావతి, సీత, కృష్ణవేణి, జె.దుర్గారావు, తదితరులు పాల్గొన్నారు.

## గుర్తు తెలియని మృతదేహానికి అంత్యక్రియలు నిర్వహించిన హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాస్



**తాడేపల్లిగూడెం, అక్టోబర్ 16 (తెలుగురాష్ట్రం విలేకరి):**

గుర్తు తెలియని ఓ మృతదేహానికి అంత్యక్రియలు నిర్వహించి మానవత్వాన్ని చాటుకున్నాడు కానిస్టేబుల్ యల్లా శ్రీనివాస్. వివరాలలోకి వెళితే... తాడేపల్లిగూడెం మండలం ఎల్ అగ్రహారం గ్రామ పరిధిలోని జాతీయ రహదారిపై ఆదివారం గుర్తుతెలియని వ్యక్తిని వాహనం ఢీ కొట్టడంతో అతను మృతి చెందాడు. ఐదు రోజులుగా మృతుడి కుటుంబ సభ్యుల వివరాల కోసం పోలీసులు అన్ని రకాలుగా ప్రయత్నించారు. చుట్టుపక్కల గ్రామాల్లోనూ అరా తీశారు. కానీ మృతుడికి సంబంధించి ఎటువంటి వివరాలు లభ్యం కాలేదు. చివరకు చేసేదేమీలేక స్థానిక ఏరియా ఆసుపత్రిలోగురువారం మృతునికి పోస్టుమార్టం నిర్వహించారు. అనంతరం మృతదేహానికి తాడేపల్లిగూడెం రూరల్ పోలీస్ స్టేషన్ కి చెందిన హెడ్ కానిస్టేబుల్ యల్లా శ్రీనివాస్ అంత్యక్రియలు నిర్వహించి మానవత్వాన్ని ఘనంగా చాటుకోవటంతో పాటు పోలీసు అధికారుల ప్రశంసలందుకున్నారు. గుర్తు తెలియని మృతదేహాలకు అంత్యక్రియలు నిర్వహించడం ఇది మొదటిసారి కాదు. గతంలోనూ గుర్తు తెలియని మూతదేహాలకు అంత్యక్రియలు నిర్వహించి తన ఔదార్యాన్ని చాటుకోవటం విశేషం.

## గర్భిణీ బాలింతల ఆరోగ్య పరిరక్షణే ప్రభుత్వ లక్ష్యం

**ఎమ్మెల్యే బండారు సత్యానందరావు**




**రావులపాలెం, అక్టోబర్ 16 ( తెలుగు రాష్ట్రం )**

గర్భిణులు, బాలింతలు, చిన్నారుల ఆరోగ్య పరిరక్షణే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఎమ్మెల్యే బండారు సత్యానందరావు తెలిపారు. గురువారం స్థానిక సీఆర్సీ కార్యాలయంలో రాష్ట్రీయ పోషణ మాసోత్సవాల భాగంగా సీఆర్సీ ఆధ్వర్యంలో నిర్వహించిన సామూహిక సీమంతాల కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బీసీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ రెడ్డి అనంత కుమారి, తెదేపా పొలిట్ బ్యూరో సభ్యులు రెడ్డి సుబ్రహ్మణ్యం, జనసేన ఇన్‌చార్జ్ బండారు శ్రీనివాస్, డియస్పి సుంకర మురళీ మోహన్, మహిళా శిశు సంక్షేమ శాఖ పీడీ కె. నాగమణి, సీఆర్సీ రూపశిల్పి డా. గొలుగూరి వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు. ముఖ్య అతిథులు జ్యోతిప్రజ్వలన చేసి సీమంత వేడుకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, హిందూ, ముస్లిం, క్రిస్టియన్ మతాలకు చెందిన మహిళలకు సామూహిక సీమంతాలు నిర్వహించడం అభినందనీయమని అన్నారు. మహిళలు ఆరోగ్యంగా ఉంటే సమాజం ఆరోగ్యంగా ఉంటుందని పేర్కొన్నారు. అమ్మాయిలు, మహిళలు సమతుల్యమైన పోషకాహారం తీసుకోవాలని సూచించారు. ఇంటి పరిసరాల్లోనే సేంద్రియ పద్ధతిలో ఆకుకూరలు పండించి వినియోగించుకోవడం వలన అనారోగ్య సమస్యలు తగ్గుతాయని అన్నారు. అలాగే కిషోర బాలికల ఆరోగ్య సంరక్షణపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వం అంగన్వాడీ కేంద్రాల ద్వారా పౌష్టికాహారం అందిస్తున్నదని, దీని వలన గర్భిణీలు, శిశువులు ఆరోగ్యంగా ఉంటారని ఎమ్మెల్యే తెలిపారు. అంగన్వాడీ కార్యకర్తలు సేవాభావంతో పనిచేసి ప్రజల్లో అవగాహన పెంచాలని సూచించారు. తరువాత 400 మంది గర్భిణీలకు సామూహిక సీమంతాలు నిర్వహించి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో సీఆర్సీ అధ్యక్షుడు తాడి నాగమోహనరెడ్డి, ప్రధాన కార్యదర్శి నల్లిమిల్లి వీరరాఘవరెడ్డి, సేవా విభాగం డైరెక్టర్ సత్తి సూర్యభాస్కరరెడ్డి, నందం వీరవెంకట సత్యనారాయణ, ఓల్డ్ ఏజ్ హోమ్ అధ్యక్షుడు వేగేశ్న రామరాజు, సిడిపిఓ ఎ. గజలక్ష్మి, సూపర్వైజర్లు, కూటమి నాయకులు, అంగన్వాడీ కార్యకర్తలు మరియు అధిక సంఖ్యలో గర్భిణీలు పాల్గొన్నారు.

## విధులను సక్రమంగా నిర్వర్తించాలి



**తాడేపల్లిగూడెం, అక్టోబర్ 16 (తెలుగురాష్ట్రం విలేకరి):** దివ్యాంగ పిల్లలకు ప్రభుత్వం అందిస్తున్న సేవలపై వారి తల్లిదండ్రులకు అవగాహనను కల్పించడంతోపాటు విధులను సక్రమంగా నిర్వర్తించాలని పలువురు వక్తలు సూచించారు. పశ్చిమగోదావరి జిల్లా సమగ్ర శిక్ష సహిత విద్య సమన్వయకర్తగా టి.శ్రీనివాసరావు భాధ్యతలు చేపట్టారు. ఈ సందర్బంగా నిర్వహించిన సమావేశంలో సమగ్ర శిక్ష అదనపు ప్రాజెక్టు కోఆర్డినేటర్ పి.శ్యామ్ సుందర్, ఎంఐఎస్ కోఆర్డినేటర్ సిహెచ్ సుబ్రమణ్యం మాట్లాడుతూ సమగ్ర శిక్ష ద్వారా దివ్యాంగుల పిల్లలకు కల్పిస్తున్న సదుపాయాలు అందరికీ అందేలా కృషి చేయాలని తెలిపారు. భవిత కేంద్రంలో దివ్యాంగుల పిల్లలకు అందిస్తున్న కార్యక్రమాలపై పరిశీలన చేయడంతోపాటు పిల్లలను ఇంటి దగ్గర చదివించేలా వారి తల్లిదండ్రులను ప్రోత్సహించాలని వివరించారు. సహిత విద్య సమన్వయకర్త శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రభుత్వం కల్పిస్తున్న అన్ని సౌకర్యాలు దివ్యాంగుల పిల్లలకు అందేలా కృషి చేస్తానని వివరించారు. అనంతరం శ్రీనివాసరావును శాలువా, జ్ఞాపికలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## దేశ నాయకుల చరిత్ర విద్యార్థులకు తెలియాలి



**టీ. నర్సాపురం, అక్టోబర్ 16 (తెలుగురాష్ట్రం విలేఖరి):** స్వాతంత్రం కోసం పోరాడిన దేశ నాయకుల చరిత్ర నేటితరం విద్యార్థులకు తెలియాలని గ్రామ పెద్ద బి. జగన్మోహన్రావు అన్నారు. టీ.నర్సాపురం మండలం మక్కినవారిగూడెం గ్రామ ఎంపీపీ పాఠశాలకు దేశ నాయకుల చిత్రపటాలను అందజేశారు. ఎందరో మహనీయులు తమ ప్రాణాలను అర్పించి భారతదేశానికి స్వాతంత్రాన్ని సాధించి పెట్టారన్నారు. పాఠశాల అభివృద్ధి కోసం 5 వేల రూపాయలను అందజేశారు. పాఠశాల అభివృద్ధి కోసం ఎల్లప్పుడు ముందు ఉంటామన్నారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు పాఠశాల తరఫున దాతలకు కృతజ్ఞతలు తెలిపారు.

## అయ్యప్ప ఆలయంలో దీక్షదారులకు బిక్ష ప్రారంభం



**తాడేపల్లిగూడెం, అక్టోబర్ 16 (తెలుగురాష్ట్రం విలేకరి):** అయ్యప్ప సేవా సమితి ఆధ్వర్యంలో స్థానిక ఏలూరు రోడ్డులోని అయ్యప్ప స్వామి ఆలయంలో దీక్షదారులకు (స్వాములకు) బిక్ష కార్యక్రమాన్ని గురువారం వైభవంగా ప్రారంభించారు. అయ్యప్ప దీక్ష దారులకు 90 రోజులపాటు నిర్వహించే ఈ కార్యక్రమంలో మొదటి 30 రోజులు పట్టణానికి చెందిన కొవ్వూరు అమ్మాజీ తన భర్త స్వర్గీయ కొవ్వూరు గాంధీ రెడ్డి , కుమారుడు స్వర్గీయ హేమమిత్రారెడ్డి ల పేరట అందిస్తున్నారు. ఉదయం దాత కొవ్వూరి అమ్మాజీ, వారి కుటుంబ సభ్యులు గోపూజ, స్వామి వారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు చేశారు. అనంతరం అయ్యప్ప స్వాములకు భిక్ష కార్యక్రమాన్ని ప్రారంభించారు. కొవ్వూరి గాంధీ రెడ్డి పేరట వారి కుటుంబ సభ్యులు గత 15 సంవత్సరాల నుంచి మొదటి 30 రోజులు అయ్యప్ప స్వాములకు బిక్ష అందిస్తుండటం విశేషం. ఈ కార్యక్రమంలో అన్న సమారాధన కార్యక్రమ ఇంచార్జి ద్వారంపూడి దేవరాజ్ రెడ్డి, అయ్యప్ప సేవా సమితి ప్రధాన కార్యదర్శి గ్రంధి సత్యనారాయణ, ఇన్చార్జి అధ్యక్షులు సూరపు వెంకటేశ్వరరావు, పూర్వాధ్యక్షులు చెరుకువాడ బంగార్రాజు, శానం గోవింద్, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## జీఎస్టీ ఫలాలను సద్వినియోగం చేసుకోవాలి

### -ఎమ్మెల్యే చిర్రి బాలరాజు



**జీలుగుమిల్లి, అక్టోబర్16 (తెలుగురాష్ట్రం విలేఖరి):** తగ్గించిన జీఎస్టీ ఫలాలను పేద మధ్య తరగతి ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు అన్నారు. గురువారం జీలుగుమిల్లిలో రవాణా శాఖ ఆధ్వర్యంలో జీఎస్టీ-2.0 ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా బాలరాజు మాట్లాడుతూ జిఎస్టి తగ్గింపుతో మోటార్ సైకిల్ కొనుగోలు పై రూ.8000/-, ట్రాక్టర్ కొనుగోలు పై రూ.40,000/-, జీఎస్టీ రూపంలో ధరలు తగ్గాయని, ఇది ఎంతో శుభ పరిణామం అన్నారు. అంతేకాకుండా ఇంటిలో కొనుగోలు చేసే ప్రతి వస్తువుపై ధరలు తగ్గాయన్నారు. తగ్గించిన జీఎస్టీ ఫలాలపై ప్రజల్లో మరింత అవగాహన పెంపొందించాలని అన్నారు. జీఎస్టీ తగ్గింపే కాకుండా కూటమి ప్రభుత్వం అభివృద్ధితో పాటుగా సంక్షేమాన్ని కూడా ముందుకు తీసుకు వెళుతుంది అన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు సుంకవల్లి సాయి, పసుపులేటి రాము, చాట్రాతి ప్రసాద్, నాలి శ్రీను, గూడెల్లి లక్ష్మీనారాయణ, జంగారెడ్డిగూడెం ఎంవీఐ ఎస్ ఎస్ రంగనాయకులు, ఏఎంవీఐ కేడివి రవి గోపాల్, స్టేట్ టాక్స్ జంగారెడ్డిగూడెం అసిస్టెంట్ కమిషనర్ రసజ్ఞశ్రీ, స్థానిక హీరో, హెూండా షో రూమ్ లో సిబ్బంది పాల్గొన్నారు.

## నూతన జీఎస్టీ లాభాలపై అవగాహన ర్యాలీ : ఎమ్మెల్యే శిరీష దేవి



**రంపచోడవరం, అక్టోబర్ 17 (తెలుగురాష్ట్రం విలేఖరి):** కేంద్రం ప్రభుత్వం అమలు చేస్తున్న నూతన జీఎస్టీ విధానం చాలా ప్రయోజనంకరంగా ఉంటుందని రంపచోడవరం ఎమ్మెల్యే, రాష్ట్ర ఎస్టీ సంక్షేమ కమిటీ చైర్ పర్సన్ మిరియాల శిరీష దేవి అన్నారు. మండలం లో పెద్ద గెద్దాడలో సూపర్ జీ ఎస్టీ -సూపర్ సేవింగ్స్ అనే కార్యక్రమం పై అవగాహనా ర్యాలీ గురువారం నిర్వహించారు. కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ ప్రస్తుతం కేంద్రం అమలు చేస్తున్న జీ ఎస్టీ పై క్షుణ్ణంగా వివరించారు. నిత్యావసర వస్తువులు, వైద్య, ఆరోగ్యం, వ్యవసాయం, ఎలక్ట్రానిక్ తదితరుల విభాగాల ద్వారా ఎంత మేరకు రాయితీలు తగ్గుతున్నాయో వివరించారు. ఆయా రంగాల్లో గతంలో ఎంత ఖరీదు ఉండేవి ప్రస్తుతం ఎంత తగ్గింది అనే విధానంపై అవగాహన చేశారు. అలాగే దీనిని ప్రతీ ఒక్కరూ అవగాహన చేసుకుని ఆయా వస్తువులుపై ఎంత లాభం కలుగుతుందో ఒకసారి అర్థం అవుతుందన్నారు. ప్రతీ వ్యాపార దుకాణదారులు కూడా వినియోగదారులుకు అవగాహన చైతన్యం చేయాలని కోరారు. ప్రతీ షాపు తిరుగుతూ ప్రతీ గృహ తిరుగుతూ సూపర్ జీ ఎస్టీ సూపర్ సేవింగ్స్ పై మంచిగా వివరించారు. అభివృద్ధి సంక్షేమాల్లో కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధితో ప్రాధాన్యత ప్రకారం అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు. గతంలో ఏయే వస్తువులు ఎంత ధరలు ఉన్నాయో ప్రస్తుతం ఎంత మేరకు ధరలు తగ్గాయో ప్రతీ వక్కరూ అవగహన కలిగి ఉండాలన్నారు. అలాగే త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కూడా కూటమి అభ్యర్థులకు గెలిపించుకోవాలని సూచించారు. జగనన్న గతంలో జలగలా రాష్ట్రాన్ని పీల్చి పిప్పి చేసిన విధానం పై వివరించారు. ఎన్ని కష్టాల్లో ఉన్నా కూడా కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పధకాలు పై వివరించారు. ఈ కార్యక్రమంలో ఆమె వెంట మండలం పార్టీ అధ్యక్షులు పెంటపాటి అనంతమోహన్, సీతపల్లి దేవస్థానం చైర్మన్ కుంజం బాపన్న దొర, రాష్ట్ర ఎస్టీ కమిషన్ డైరెక్టర్ గొర్లె దెబోరా సునీత డైరెక్టర్ లు సిద్ధా వెంకన్న, కాళ్ళకూరి సత్య సుందరరావు, సొసైటీ అధ్యక్షులు ఎం రాజారెడ్డి, క్లస్టర్ ఇంచార్జి కారం సింహాచలం, కారం అబ్బాయిదొర, పీసా చైర్మన్ శారపు జోగిదొర, మాజీ ఎంపీటీసీ కుంజం బాపన్న దొర, గ్రామకమిటీ అధ్యక్షులు అన్నిక అప్పారావు, యూనిట్ ఇంచార్జి నెరం వీరాస్వామి,మాజీ మండలపార్టీ అధ్యక్షులు అడబాల బాపిరాజు, సీతపల్లి దేవస్థానం మాజీ చైర్మన్ పండా బాబీ, జనసేన మండల ఉపాధ్యక్షులు రాగాల సురేష్, బీజేపీ రాష్ట్ర కార్యదర్శి ఈరోజు స్వప్న కుమారి, ఆత్మ నిర్భల్ భారత్ ప్రతినిధి సత్యనారాయణమ్మ , శారపు పావని, అడ్డతీగల బీజేపీ మండల ప్రధానకార్యదర్శి బచ్చుల రాజుబాబు, జనసేన నియోజకవర్గం పాయింట్ ఆఫ్ కాంటాక్ట్ రాజశేఖరరెడ్డి, పాపోలు శ్రీనివాసరావు, జనసేన నాయకులు రవి, జనసేన మహిళా ప్రతినిధి వరలక్ష్మి, తహసీల్దార్ బాలాజీ, పంచాయతీ రాజ్ డీఈ రమేష్, ఎఈ ఆచారి తదితరులు పాల్గొన్నారు.

## ఆదివాసి గ్రామంలో గ్రామ పూజారికి, గ్రామ పెద్దకి గౌరవ వేతనం ఇవ్వాలి

### జిల్లా అధ్యక్షులు సోడె ముత్తయ్య



**కూనవరం, అక్టోబర్ 16 (తెలుగురాష్ట్రం విలేఖరి):** ఆదివాసి సంక్షేమ పరిషత్ 3898/90 ఆధ్వర్యంలో ఆదివాసి సంస్కృతి సంప్రదాయాలను, అడవిని అడవిలో దొరికే పండ్లు, ఆకులు, అడవి కలపను, కాపాడుతూ గూడెం ఐక్యంగా ఉండడానికి కృషి చేస్తున్న ఆదివాసి పూజారులకు, గ్రామ పటేల్ కు గౌరవ వేతనం ఇవ్వాలని ఐ.టి.డి.ఏ. ప్రాజెక్టు అధికారి రంపచోడవరంకి ఆదివాసి సంక్షేమ పరిషత్ ( 3898/90 ) మెమోరండం ఇవ్వడం జరిగింది రంపచోవడం ప్రాజెక్టు అధికారి గారు సానుకూలంగా స్పందించి మీ యొక్క డిమాండ్ ను ప్రభుత్వానికి ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆదివాసులందరూ పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రిలో సీపీఆర్ పై అవగాహన

### సూపరింటెండెంట్ డా. కె. మహేష్ బాబు



**కూనవరం, అక్టోబర్ 16 (తెలుగురాష్ట్రం విలేఖరి):** గుండె నొప్పి వచ్చినప్పుడు వెంటనే సీ. పీ. ఆర్ సరైన సమయంలో చేయడం వల్ల మనిషి ప్రాణాన్ని కాపాడ వచ్చని కూనవరం మండలం కోతులగుట్ట సీ హెచ్ సీ మెడికల్ సూపరింటెండెంట్ డా. కె. మహేష్ బాబు తెలిపారు. ఆసుపత్రి లో గుండె నొప్పితో పడిపోయిన వ్యక్తి కి సీపీఆర్ ఎలా చెయ్యాలి అనే విషయం మై సిబ్బంది కి ప్రజలకు ఆయన అవగాహనా కల్పించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ ఆకస్మికంగా గుండె నొప్పి వచ్చిన వ్యక్తి స్పృహ కోల్పోయిన సందర్భంలో అతనికి సీపీ ఆర్ చేయడం మూలంగా గుండె కొట్టుకునే స్థితి కి తీసుకు వచ్చి ప్రాణాలు నిలబెట్టవచ్చని తెలిపారు. ఈ విధానం ప్రతీ ఒక్కరూ చేయవచ్చని తెలిపారు. అనంతరం మానవ జీవితం మరియు గౌరవాన్ని గౌరవిస్తూ ప్రతి ఒక్కరు వైద్య అత్యవసర పరిస్థితుల్లో ధైర్యంగా స్పందించగల సమాజాన్ని నిర్మించడానికి నేను కట్టుబడి ఉంటానని సురక్షితమైన మరియు ఆరోగ్యవంతమైన సమాజాల నిర్మాణానికి తోడ్పడే అవగాహన శిక్షణ విద్యుత్ కార్యక్రమాలకు నేను చురుగ్గా మద్దతిస్తానని నా కుటుంబ సభ్యులు స్నేహితులు సాచర్లు మరియు సమాజ సభ్యులందరూ సిపిఆర్ గురించి అవగాహన పొందాలని దాని ప్రాణ రక్షక ప్రాముఖ్యతను తెలుసుకొని నేను ప్రోత్సహిస్తానని ఈ సందర్భంగా ప్రమాణం చేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో వైద్యాధికారి డా. సీ హెచ్ తేజ, హెడ్ నర్స్ బి. బొజ్జి, యూ డీ సీ శ్రీనివాస్ రెడ్డి, స్టాఫ్ నర్సులు పలీనా, అనసూర్య, తులసి, దేవి ప్రసన్న, నగేష్, జోగారావు, సతీష్, తేజ, బాపిరాజు, అఖిల్, వెంకన్న, దిలీప్ కుమార్, శ్రావని, మరియమ్మ, భువన, రమాదేవి, సుబ్బయ్య, తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు పంపిణీ



**ఎటపాక, అక్టోబర్ 16 (తెలుగురాష్ట్రం విలేఖరి):** నెల్లిపాక గ్రామంలో బోల నరసింహారావు అనే వ్యక్తి కి అనారోగ్య కారణంగా హాస్పటల్ ఖర్చులు నిమిత్తం 52,248 రూపాయలను రంపచోడవరం నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీమతి మిరియాల శిరీష దేవి విజయ భాస్కర్ కృషితో నెల్లిపాక గ్రామ కమిటీ అధ్యక్షుడు రెడ్డి రామకృష్ణ ఆధ్వర్యంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా బోలా నరసింహారావు మాట్లాడుతూ సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా సహాయం చేసినందుకు ఎమ్మెల్యే శ్రీమతి మిరియాల శిరీషదేవితో పాటు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగు యువత నాయకులు నలజాల శ్రీకాంత్, రాష్ట్ర తెలుగు యువత ప్రధాన కార్యదర్శి వల్లభనేని చందు, గ్రామ పార్టీ జనరల్ సెక్రటరీ గోడెల నరేష్, ఎర్ర మహేష్ బూతు ఇంచార్జ్, ఏలూరు రవీంద్రనాథ్ ఠాగూర్, మాగంటి సాయి తదితరులు పాల్గొన్నారు.

## దిగువ రైతులపై ఎల్టిఆర్ కేసులు నమోదు చేయాలి



**కూనవరం, అక్టోబర్ 16 (తెలుగురాష్ట్రం విలేఖరి):** అల్లూరి సీతారామరాజు జిల్లా కూనవరం మండల కేంద్రంలో స్థానిక తహసిల్దార్ ను కలిసి పోలవరం ప్రాజెక్టు నష్టపరిహారం పొంది కూనవరం లో స్థానికంగా లేని భూస్వాముల భూములను కొంతమంది మధ్య బినామీలుగా మారి అట్టి భూములను దిగువ నుండి వలస వచ్చిన స్థానికేతర రైతులకు లీజుకు ఇవ్వడం జరుగుతుందని నిన్న జిల్లా కలెక్టర్ వారికి ఈరోజు స్థానిక తాసిల్దార్ వారిని కలిసి కొండ్రాజుపేట స్థానిక సర్పంచ్ కట్టం లక్ష్మి మరియు పెస కమిటీ కార్యదర్శి కుంజ శ్రీను వినతి పత్రం ఇవ్వడం జరిగింది ఈ విషయంపై వారు సానుకూలంగా స్పందిస్తూ అటువంటి వారిపై ఎంక్వయిరీ చేసి ఎల్ టి ఆర్ కేసులు నమోదు చేయాలని జిల్లా కలెక్టర్ వారు తాసిల్దార్ వారికి చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో శబరి కొత్తగూడెం ఆదివాసి రైతులు బొడ్డు జోగారావు, కట్టి మారయ్య, కుంజ వెంకయ్య, మోసం చిన్న సాంబయ్య, జోడే చందర్రావు, కుంజ బాలరాజు, కట్టి చంద్రయ్య తదితర రైతులు పాల్గొనడం జరిగింది.

## కొత్తపేటలో ఎస్సీ, ఎస్టీ మానిటరింగ్ కమిటీ సమావేశం

### సమస్యలు, సూచనలు ముందుగానే పంపాలని కమిటీ సూచన

### పెండింగ్ కేసులపై తక్షణ చర్యలు చేపట్టాలి ఆర్డీవో శ్రీకర్



**కొత్తపేట, అక్టోబర్ 16 ( తెలుగు రాష్ట్రం ):** కొత్తపేట రెవిన్యూ డివిజన్ పరిధిలో ఎస్సీ, ఎస్టీ మానిటరింగ్ కమిటీ సమావేశం గురువారం ఉదయం జరిగింది. ఈ సమావేశానికి రెవిన్యూ డివిజినల్ అధికారి మరియు కమిటీ చైర్మన్ శ్రీ పి. శ్రీకర్ గౌ అధ్యక్షత వహించారు. సమావేశంలో సబ్ డివిజనల్ పోలీస్ అధికారి శ్రీ యస్. మురళీమోహన్, కమిటీ సభ్యులు, తహశీల్దార్లు, ఎం.పి.డి.ఓలు, ఎస్‌డబ్ల్యూఓ (%ూూఔఉ%), రెవిన్యూ, పంచాయతీరాజ్ శాఖల అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆర్డీవో శ్రీకర్ మాట్లాడుతూ, ఎస్సీ, ఎస్టీ వర్గాలకు సంబంధించిన సమస్యలను కమిటీ దృష్టికి తీసుకురావాలని, ప్రతి మూడు నెలలకొకసారి జరుగు సమావేశానికి ముందుగానే సమస్యలు, సూచనలు, సలహాలు సమర్పించవలసిందిగా సభ్యులను సూచించారు. అలాగే పెండింగ్‌లో ఉన్న ఎస్సీ, ఎస్టీ కేసులపై త్వరితగతిన చర్యలు తీసుకుని, సంబంధిత చర్యా నివేదికలు వెంటనే పంపించాలని ఆదేశించారు. సమావేశంలో పాల్గొన్న అధికారులు తమ తమ విభాగాలకు సంబంధించిన అంశాలను వివరించగా, వాటి పరిష్కారానికి కమిటీ తగిన సూచనలు చేసినట్లు తెలిపారు.

## రామన్నగూడెంలో దూడలకు నట్టల నివారణ కార్యక్రమం



**తాడేపల్లిగూడెం, అక్టోబర్16 (తెలుగురాష్ట్రం విలేకరి):** గూడెం మండలంలోని రామన్నగూడెంలో పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో శ్రీ వెంకటేశ్వర పశు వైద్య విశ్వ విద్యాలయం, పాలిటెక్నిక్ కళాశాల, వెంకట్రామన్నగూడెం, వారు ఎన్.ఎన్.ఎస్ కార్యక్రమంలో భాగంగా గురువారం నట్టల నివారణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మండల పశు వైద్యాధికారి టి.వి.విజయ్ కుమార్ మాట్లాడుతూ రైతులు తమ పశువులు, దూడలకు నట్టల నివారణ మందుని తప్పనిసరిగా వేయించుకోవాలని తెలిపారు. టీకాలు, వాటి ప్రాముఖ్యత, వంటి అంశాల గురించి వివరించారు. పాలిటెక్నిక్ కళాశాల అధ్యాపకురాలు డాక్టర్ రమాదేవి మాట్లాడుతూ పశు పోషణలో మెళుకువలు, సూచనలను తెలియజేశారు. అనంతరం గ్రామంలో 58 దూడలకు నట్టల నివారణ మందులు వేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చింతా వెంకట్రావు, ఉప సర్పంచ్ పాలడుగుల కృష్ణ, కూటమి నాయకులు మద్దిపాటి రవితేజ, మద్దిపాటి ధర్మేంద్ర, నాగరాజు, పశు సంవర్ధక సహాయకురాలు యామిని, కళాశాల విద్యార్థులు, పశుపోషకులు తదితరులు పాల్గొన్నారు.

## బృందం దృష్టికి కోనసీమ సమస్యలు





**అమలాపురం అక్టోబర్ 16 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)** కోనసీమ జిల్లా పర్యటనకు విచ్చేసిన మహాత్మా గాంధి జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కేంద్ర బృందంతో అమలాపురం ఎమ్మెల్యే శ్రీ అయితాబత్తుల ఆనందరావు గురువారం సమావేశమయ్యారు. కోనసీమ జిల్లా డెల్టా ప్రాంతం కాబట్టి జిల్లాకు ప్రత్యేకంగా జంగిల్ క్లియరెన్స్, గుర్రపు డెక్క తొలగింపు, ప్రతి ఏడాది కొబ్బరి చెట్ల పల్లాలు తవ్వ



# 16,400 కోట్ల సామ్రాజ్యం కూలింది..

## ఐపీఎల్ బ్రాండ్ విలువ పతనం.. కారణాలివే!

**ఇండియన్ ప్రీమియర్ లీగ్ ప్రపంచంలోనే అతిపెద్ద, అత్యంత ఖరీదైన క్రికెట్ లీగ్ అన్న విషయం తెలిసిందే. బీసీసీఐ ప్రపంచంలోనే అత్యంత ధనిక క్రికెట్ బోర్డుగా ఎదగడానికి ఈ లీగ్ ప్రధాన కారణం. 2008లో ప్రారంభమైనప్పటి నుంచి ప్రతి సంవత్సరం ఐపీఎల్ కొత్త శిఖరాలను అధిరోహిస్తూ వస్తోంది. అయితే, ప్రతి సంవత్సరం కొత్త శిఖరాలను తాకుతున్న ఈ టీ20 లీగ్ ఖ్యాతికి తాజాగా వచ్చిన ఒక నివేదికతో పెద్ద దెబ్బ తగిలినట్లు తెలుస్తోంది. గత ఏడాది కంటే ఐపీఎల్ బ్రాండ్ విలువ గణనీయంగా తగ్గింది.**



ప్రపంచంలోనే అత్యంత ఖరీదైన క్రికెట్ లీగ్‌గా ఉన్న ఇండియన్ ప్రీమియర్ లీగ్ బ్రాండ్ విలువలో ఈ ఏడాది భారీగా క్షీణత నమోదైంది. గత సంవత్సరం కంటే ఈసారి ఏకంగా 8 శాతం మేర బ్రాండ్ విలువ తగ్గింది. గత సంవత్సరం ఐపీఎల్ బ్రాండ్ విలువ రూ.82,700 కోట్లుగా ఉండగా, తాజాగా విడుదలైన నివేదిక ప్రకారం అది రూ.76,100 కోట్లకు పడిపోయింది. వార్షిక మూల్యాంకన నివేదికను విడుదల చేసే డీ&డీ అండ్ అడ్వైజరీ ప్రకారం.. ఐపీఎల్ విలువ తగ్గడం ఇది వరుసగా రెండో సంవత్సరం. 2023లో దీని విలువ రూ. 92,500 కోట్లుగా ఉండేది.

ఐపీఎల్‌కు ఇంత పెద్ద ఎదురుదెబ్బ తగలడానికి రెండు ముఖ్య కారణాలు ఉన్నాయని బియాండ్ 22 యార్డ్స్ నివేదిక వెల్లడించింది.

బ్రాడ్‌కాస్టింగ్ కంపెనీల విలీనం: 2024లో ప్రముఖ బ్రాడ్‌కాస్టింగ్ సంస్థలు డిస్నీ స్టార్, వయాకామ్ 18 విలీనం కావడంతో మీడియా హక్కుల కోసం పోటీ తగ్గింది. దీంతో ఐపీఎల్ బ్రాడ్‌కాస్టింగ్ విలువపై ప్రభావం పడింది.

రియల్ మనీ గేమింగ్ యాప్స్‌పై నిషేధం: భారత ప్రభుత్వం ఈ ఏడాది రియల్ మనీ గేమింగ్ యాప్‌లపై నిషేధం విధించింది. ఐపీఎల్‌కు స్పాన్సర్లుగా ఉన్న అనేక కంపెనీలు ఈ రంగానికి చెందినవే కావడంతో లీగ్ ఆదాయ వనరులకు గండి పడింది.

ఈ రెండు ప్రధాన కారణాల వల్ల ఐపీఎల్ ఎకోసిస్టమ్ విలువ భారీగా పడిపోయింది. 2023లో రూ. 92,500 కోట్లుగా ఉన్న లీగ్ విలువ, ప్రస్తుతం రూ. 76,100 కోట్లకు చేరుకోవడంతో.. ఐపీఎల్ వ్యవస్థ దాదాపు రూ. 16,400 కోట్ల నష్టాన్ని చవిచూసినట్లు నివేదికలో పేర్కొన్నారు. భారత్‌లో క్రికెట్ అభిమానులకు ఐపీఎల్ ఒక పండుగలాంటిది. రెండు నెలల పాటు జరిగే ఈ టోర్నమెంట్‌లో దేశం కోసం ఆడే ఆటగాళ్లు ఒకరితో ఒకరు తలపడటం ప్రత్యేకమైన ఉత్సాహాన్ని ఇస్తుంది. ఈ లీగ్ విలువ పతనం భారత క్రికెట్‌కు కాస్త ఆందోళన కలిగించే అంశమే.

# ఆస్ట్రేలియా చేరుకోగానే విరాట్ కోహ్లీ సంచలన ట్వీట్..

## గంభీర్ వ్యాఖ్యలే కారణమా?

భారత క్రికెట్ దిగ్గజం విరాట్ కోహ్లీ ఆస్ట్రేలియా పర్యటనకు చేరుకున్న కొన్ని గంటల్లోనే చేసిన ఒక పోస్ట్ సోషల్ మీడియాలో కలకలం రేపింది. ఆస్ట్రేలియాతో జరగబోయే మూడు వన్డే మ్యాచ్‌ల సిరీస్‌కు సిద్ధమవుతున్న నేపథ్యంలో కోహ్లీ చేసిన ఈ మెసేజ్ తన వన్డే భవిష్యత్తుపై తీవ్ర చర్చకు దారి తీసింది. ముఖ్యంగా 2027 వన్డే ప్రపంచకప్ దృష్ట్యా, కోహ్లీ చేసిన ఈ వ్యాఖ్యలు అభిమానులలో మరింత ఆసక్తిని పెంచాయి. ఇంతకీ కోహ్లీ xలో ఏం పోస్ట్ చేశారు? హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ దీనిపై ఎలా స్పందించారు? వంటి వివరాలు తెలుసుకుందాం.



భారత సీనియర్ క్రికెటర్ విరాట్ కోహ్లీ అక్టోబర్ 16న ఆస్ట్రేలియాలోని పెర్త్‌లో అడుగుపెట్టిన కొద్దిసేపటికే తన X అకౌంట్‌లో ఒక సీక్రెట్ మెసేజ్ పోస్ట్ చేశారు. సాధారణంగా వ్యక్తిగత విషయాలను పంచుకోవడానికి ఇష్టపడని కోహ్లీ చేసిన ఈ పోస్ట్ ఆయన వన్డే భవిష్యత్తుపై ఊహాగానాలకు దారి తీసింది. 2027 ప్రపంచకప్‌లో ఆడతారా లేదా అనే ప్రశ్నలు ఎదురవుతున్న నేపథ్యంలో కోహ్లీ "నువ్వు వదిలేయాలని నిర్ణయించుకున్నప్పుడే, నువ్వు నిజంగా ఓడిపోతావు" అంటూ పోస్ట్ చేశారు.

కోహ్లీ చేసిన ఈ ట్వీట్ వెంటనే వైరల్‌గా మారింది. ఈ మాటల వెనుక ఉన్న అసలు అర్థం ఏమిటని అభిమానులు, నెటిజన్లు చర్చించుకోవడం మొదలుపెట్టారు. ఇది తనపై విమర్శలు చేసేవారికి, రిటైర్మెంట్ గురించి మాట్లాడేవారికి కోహ్లీ ఇచ్చిన సమాధానమని చాలా మంది అభిప్రాయపడుతున్నారు. ఆస్ట్రేలియాతో అక్టోబర్ 19 నుంచి ప్రారంభం కానున్న మూడు వన్డే మ్యాచ్‌ల సిరీస్‌తో రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ అంతర్జాతీయ క్రికెట్‌లోకి తిరిగి వస్తున్నారు. వీరిద్దరి రీఎంట్రీ పై హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ చేసిన వ్యాఖ్యలు మరింత చర్చకు దారి తీశాయి.

వెస్టిండీస్‌తో సిరీస్ ముగిసిన తర్వాత గంభీర్ మాట్లాడుతూ.. "వారు (రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ) క్వాలిటీ ప్లేయర్లు. వారి అనుభవం చాలా విలువైనది. 2027 ప్రపంచకప్‌కు ఇంకా రెండున్నర సంవత్సరాలు ఉన్నందున, ప్రజెంట్ పరిస్థితుల మీద దృష్టి పెట్టడం ముఖ్యం. కోహ్లీ, రోహిత్ అద్భుతమైన ఆటగాళ్లు, వారి రాక జట్టుకు పెద్ద బూస్ట్ అవుతుంది. ఆస్ట్రేలియా పర్యటన విజయవంతం కావాలని కోరుకుంటున్నా, ముఖ్యంగా ఆస్ట్రేలియాలో జట్టు అద్భుతమైన ప్రదర్శన చేయాలి" అని అన్నారు.

గంభీర్ వ్యాఖ్యల తర్వాత ఆస్ట్రేలియా సిరీస్‌లో రోహిత్, కోహ్లీ పేలవంగా ఆడితే, వారిని వన్డే జట్టు నుంచి తప్పిస్తారేమో అనే ఊహాగానాలు మొదలయ్యాయి. దీనికి ప్రతిగానే కోహ్లీ పోరాటం చేయకుండా తగ్గేది లేదంటూ ఈ పోస్ట్ చేశారని అభిమానులు భావిస్తున్నారు. ఆస్ట్రేలియా పర్యటన సీనియర్ క్రికెటర్ల కెరీర్‌ను ప్రభావితం చేసిన చరిత్ర ఉంది. గతంలో రోహిత్, కోహ్లీ ఆస్ట్రేలియాలో బోర్డర్-గవాస్కర్ ట్రోఫీ ఆడటానికి వచ్చినప్పుడు, ఆ పర్యటన తర్వాతే ఇద్దరూ టెస్ట్ ఫార్మాట్ నుంచి రిటైర్మెంట్ ప్రకటించారు.

చివరిసారిగా కోహ్లీ భారత జట్టు కోసం ఛాంపియన్స్ ట్రోఫీలో ఆడాడు. ఆ టోర్నమెంట్‌లో కఠినమైన పిచ్‌లపై కూడా కోహ్లీ అద్భుతమైన ఇన్నింగ్స్‌లు ఆడి జట్టును అన్ని గ్రూప్-స్టేజ్ మ్యాచ్‌లలో విజయతీరాలకు చేర్చాడు. 2025లో ఆస్ట్రేలియా టూర్ తర్వాత కోహ్లీ అద్భుతమైన ఫామ్‌ను కనబరుస్తున్నాడు. ఛాంపియన్స్ ట్రోఫీ గెలవడమే కాకుండా, రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు తరపున తన మొదటి ఐపీఎల్ టైటిల్‌ను కూడా గెలుచుకోవడం విశేషం.

# సెమీస్‌కు ఆస్ట్రేలియా

### బంగ్లాదేశ్‌పై 10 వికెట్ల తేడాతో గెలుపు - హీలీ శతకం, లిచ్‌ఫీల్డ్ అర్ధ శతకం

### ఐసిసి మహిళల వన్డే ప్రపంచకప్



విశాఖపట్నం: ఐసిసి మహిళల ప్రపంచ కప్‌లో ఆస్ట్రేలియా జట్టు సెమీఫైనల్లోకి ప్రవేశించింది. బంగ్లాదేశ్‌తో గురువారం జరిగిన లీగ్ మ్యాచ్‌లో ఆసీస్ జట్టు 10 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించి ఈ టోర్నీలో సెమీస్‌కు చేరిన తొలి జట్టుగా నిలిచింది. బంగ్లా నిర్దేశించిన స్వల్ప లక్ష్యాన్ని అలీసా హీలీ(113 నాటౌట్), యువకెరటం ఫోబో లిచ్‌ఫీల్డ్ (84 నాటౌట్) అర్ధ శతకంతో మెరవడంతో ఆ జట్టు 24.5ఓవర్లలోనే సునాయాసంగా లక్ష్యాన్ని ఛేదించింది. హీలీ, లిచ్‌ఫీల్డ్‌లు ఈ టోర్నీలోనే తొలి వికెట్‌కు రికార్డు భాగస్వామ్యం. దీంతో ఆసీస్ జట్టు సెమీస్ బెర్త్‌ను దాదాపు ఖాయం చేసుకోగా.. వరుసగా నాలుగో ఓటమితో బంగ్లాజట్టు సెమీస్ రేసు నుంచి నిష్క్రమించింది. తొమ్మిదో టైటిల్ వేటలో దూకుడు కనబరుస్తున్న ఆసీస్ గురువారం బంగ్లాదేశ్‌ను చిత్తు చిత్తుగా ఓడించింది. కెప్టెన్ అలీసా హీలీ శతకగర్జనకు తోడు ఫొబే లిచ్‌ఫీల్డ్ విధ్వంసక బ్యాటింగ్ తోడైంది. ఛేదనలో రెండు ఓవర్లు ఆచితూచి ఆడిన ఓపెనర్లు.. ఆ తర్వాత తమ స్టయిల్లో ఎదురు దాడికి దిగారు. క్రీజులో చురుకుగా కదులుతూ.. ఫ్రంట్‌ఫుట్‌లో ఆడుతూ బౌండరీలు రాబట్టింది లిచ్‌ఫీల్డ్. దాంతో, పవర్ ప్లేలోనే 78 పరుగులు రాబట్టిన ఈ ద్వయం ఆ తర్వాత మరింత రెచ్చిపోయింది. అంతకుముందు టాస్ గెలిచి బ్యాటింగ్‌కు దిగిన బంగ్లాదేశ్‌ను ఆసీస్ బౌలర్లు కట్టడి చేశారు. గార్డినర్, సథర్లాండ్, కింగ్, వారేహామ్ సమిష్టిగా రెండేసి వికెట్లతో రాణించారు. ఇక బంగ్లాదేశ్ బ్యాటర్లలో శోభన(66), హదర్(44) మాత్రమే బ్యాటింగ్ లో రాణించారు. ఈ గెలుపులో ఆస్ట్రేలియా జట్టు 5మ్యాచ్‌లు ముగిసేసరికి 9పాయింట్లతో పాయింట్ల పట్టికలో అగ్రస్థానంలో నిలిచింది. ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ కింగ్‌కు దక్కింది. నేడు కొలంబో వేదికగా శ్రీలంక, దక్షిణాఫ్రికా జట్లు తలపడనున్నాయి.

# 2030 కామన్వెల్త్ క్రీడలకు భారత్ ఆతిథ్యం

### నిర్వహణ హక్కులు సొంతం - నవంబర్ 26న అధికారికంగా ప్రకటన




న్యూఢిల్లీ: భారత్ మరోసారి అంతర్జాతీయ క్రీడా వేదికగా నిలవనుంది. 2030 శతాబ్ది కామన్‌వెల్త్ క్రీడల నిర్వహణ హక్కులను భారత్ దక్కించుకుంది. గుజరాత్‌లోని అహ్మదాబాద్ నగరాన్ని వేదికగా ఎంపిక చేస్తూ కామన్‌వెల్త్ స్పోర్ట్ బాడీ బుధవారం నిర్ణయం తీసుకుంది. లక్షా 32 వేల సామర్థ్యం కలిగిన నరేంద్ర మోడీ స్టేడియంలో 2030 కామన్వెల్త్ క్రీడలు జరగనున్నాయి. నైజీరియాలోని అబూజా నగరంతో పోటీపడిన భారత్.. ఆతిథ్య హక్కులు దక్కించుకుంది. కామన్వెల్త్ స్పోర్ట్ బుధవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో.. "సాంకేతిక నిర్వహణ, అథ్లెట్ల అనుభవం, మౌలిక సదుపాయాలు, పరిపాలన, కామన్వెల్త్ స్పోర్ట్ విలువలతో పొందిక వంటి విస్తృత శ్రేణి ప్రమాణాల ఆధారంగా తాము ఆతిథ్య నగరాన్ని ఎంపిక చేసినట్లు, భారత్‌లో అన్నిరకాల ప్రమాణాలు ఉన్నట్లు గుర్తించినట్లు పేర్కొంది. నవంబర్ 26న గ్లాస్గోలో జరగనున్న జనరల్ అసెంబ్లీ సమావేశంలో ఈ నిర్ణయాన్ని అధికారికంగా ప్రకటించనున్నారు. అలాగే 2034 భవిష్యత్తు క్రీడల కోసం నైజీరియా ఆతిథ్య ఆశయాలకు మద్దతు ఇవ్వడానికి, వేగవంతం చేయడానికి ఒక వ్యూహాన్ని అభివృద్ధి చేయడానికి కామన్వెల్త్ స్పోర్ట్ ఎగ్జిక్యూటివ్ బోర్డు అంగీకరించిందని తెలిపింది. కామన్‌వెల్త్ గేమ్స్ ఆతిథ్య హక్కులను దక్కించుకోవడం భారత్‌కు ఇది రెండోసారి. 2010లో న్యూఢిల్లీ వేదికగా భారత్‌లో తొలిసారి ఈ క్రీడలు జరిగాయి. 2030 గేమ్స్‌కు ఓ ప్రత్యేకత ఉంది. ఇవి శతాబ్ది వేడుకలుగా జరగనున్నాయి. 1930లో తొలిసారి కెనడాలోని హామిల్టన్‌లో ఈ క్రీడలు జరిగాయి. భారత్‌కు కామన్‌వెల్త్ గేమ్స్ నిర్వహణ అవకాశం దక్కడంపై కామన్‌వెల్త్ గేమ్స్ అసోసియేషన్ ఇండియా అధ్యక్షురాలు పి.టి. ఉష స్పందిస్తూ.. 2030 కామన్‌వెల్త్ గేమ్స్ భారత యువతకు ప్రేరణగా నిలుస్తాయని, ఈ క్రీడల నిర్వహణ కామన్‌వెల్త్ దేశాల మధ్య భాగస్వామ్యాన్ని బలపరిచే గొప్ప అవకాశంగా పేర్కొన్నారు. కాగా, 72వ కామన్‌వెల్త్ గేమ్స్-2022 ఇంగ్లండ్‌లోని బర్మింగ్‌హామ్‌లో జరగ్గా.. 2026 కామన్వెల్త్ గేమ్స్ స్కాట్లాండ్‌లోని గ్లాస్గో నగరం ఆతిథ్యమివ్వనుంది. ఇక నైజీరియాలోని అబూజాకు కామన్వెల్త్ క్రీడలకు ఆతిథ్య హక్కులు దక్కకపోవడం ఇది రెండోసారి. గతంలో 2014 ఎడిషన్‌కు ఆతిథ్యం విషయంలో గ్లాస్గోకు అవకాశం దక్కింది. ఆస్ట్రేలియాలోని విక్టోరియా రాష్ట్రం ఆర్థిక కారణాల వల్ల వైదొలగడంతో, గ్లాస్గో 2026 ఆతిథ్యమిచ్చేందుకు ముందుకు రాగా.. అంతకుముందు, దక్షిణాఫ్రికాలోని డర్బన్ నగరం వైదొలగడంతో 2022 క్రీడలను బర్మింగ్‌హామ్ నిర్వహించింది.

# సన్‌రైజర్స్ హైదరాబాద్‌లో అభిషేక్ శర్మ ఎంట్రీ వెనుక ఇంత కథ ఉందా..

## తండ్రి రాజ్ కుమార్ శర్మ సంచలన వ్యాఖ్యలు

భారత టీ20ఐ జట్టు ఓపెనర్ అభిషేక్ శర్మ ఆసియా కప్ 2025లో అద్భుతంగా రాణించి, జట్టును ఛాంపియన్‌గా నిలపడంలో కీలకపాత్ర పోషించాడు. ఈ లెఫ్ట్ హ్యాండ్ బ్యాట్స్‌మెన్ టాలెంటును టీమిండియా మాజీ హెడ్ కోచ్ ఎప్పుడో గుర్తించారు. ఆయన కారణంగానే అభిషేక్ శర్మకు ఇండియన్ ప్రీమియర్ లీగ్?లో ఒక అరుదైన అవకాశం లభించింది.

భారత టీ20ఐ జట్టు ఓపెనర్ అభిషేక్ శర్మ ఆసియా కప్ 2025లో అద్భుతంగా రాణించి, జట్టును ఛాంపియన్‌గా నిలపడంలో కీలకపాత్ర పోషించాడు. ఈ లెఫ్ట్ హ్యాండ్ బ్యాట్స్‌మెన్ టాలెంటును టీమిండియా మాజీ హెడ్ కోచ్ ఎప్పుడో గుర్తించారు. ఆయన కారణంగానే అభిషేక్ శర్మకు ఇండియన్ ప్రీమియర్ లీగ్?లో ఒక అరుదైన అవకాశం లభించింది. ఇప్పుడు ప్రపంచవ్యాప్తంగా బౌలర్లను భయపెడుతున్న ఈ బ్యాట్స్‌మెన్, సన్‌రైజర్స్ హైదరాబాద్?లోకి ఎలా వచ్చారనే కథ చాలా ఆసక్తికరంగా ఉంది. అభిషేక్ శర్మ తండ్రి రాజ్‌కుమార్ శర్మ ఇటీవల ఒక పాడ్‌కాస్ట్ సందర్భంగా సన్‌రైజర్స్ హైదరాబాద్?లో అభిషేక్ ఎంట్రీకి సంబంధించిన సీక్రెట్ బయటపెట్టారు. 2018లో కేవలం 17 ఏళ్ల వయస్సులో అభిషేక్ శర్మను ఢిల్లీ క్యాపిటల్స్ జట్టులోకి తీసుకుంది. తన తొలి మ్యాచ్‌లోనే అభిషేక్ 19 బంతుల్లో 46 పరుగుల మెరుపు ఇన్నింగ్స్ ఆడాడు. అయినప్పటికీ, ఆ సీజన్‌లో అతనికి కేవలం మూడు మ్యాచ్‌లు మాత్రమే ఆడే అవకాశం లభించింది. ఆ తర్వాత




సీజన్‌లో, ఢిల్లీ క్యాపిటల్స్ జట్టు సన్‌రైజర్స్ హైదరాబాద్ తరఫున ఆడుతున్న శిఖర్ ధావన్?ను తమ జట్టులో చేర్చుకోవడానికి ప్రయత్నించింది.

ఢిల్లీ క్యాపిటల్స్ శిఖర్ ధావన్‌ను కోరినప్పుడు, సన్‌రైజర్స్ హైదరాబాద్? మెంటార్ వీవీఎస్ లక్ష్మణ్ శిఖర్ ధావన్‌కు బదులుగా అభిషేక్ శర్మను తమకు ఇవ్వాలని కోరారని రాజ్‌కుమార్ శర్మ వివరించారు. "అభిషేక్ శర్మనే ఎందుకు కావాలి?" అని లక్ష్మణ్‌ను అడగగా, "నాకు తెలియదు, కానీ రాహుల్ ద్రవిడ్ ఈ అబ్బాయి చాలా టాలెంటెడ్ అని, భవిష్యత్తులో చాలా గొప్పగా ఆడతాడని చెప్పాడు" అని లక్ష్మణ్ చెప్పారట. అలా, రాహుల్ ద్రవిడ్ అంచనా, సిఫార్సు కారణంగానే 2019 నుంచి అభిషేక్ శర్మ సన్ రైజర్స్ తరఫున ఆడుతున్నాడు. ఇక్కడే తన టాలెంటును ప్రదర్శించడానికి అతడికి సరైన అవకాశం లభించింది.

అభిషేక్ శర్మ సన్ రైజర్స్ తరఫున ఇప్పటివరకు 74 మ్యాచ్‌లు ఆడాడు. ఈ మ్యాచ్‌లలో 27.10 సగటుతో 1753 పరుగులు చేశాడు. ఇందులో ఒక సెంచరీ, 9 హాఫ్ సెంచరీలు ఉన్నాయి. ఇక టీమిండియా తరఫున 24 టీ20ఐ మ్యాచ్‌లలో 36.91 సగటుతో 849 పరుగులు సాధించాడు. ఇందులో రెండు సెంచరీలు, 5 హాఫ్ సెంచరీలు ఉన్నాయి. అభిషేక్ శర్మ ఆసియా కప్ 2025లో అత్యధిక పరుగులు సాధించి ప్లేయర్ ఆఫ్ ది సిరీస్‌గా ఎంపికయ్యాడు. అంతకుముందు 2018లో భారత్ అండర్-19 ప్రపంచ కప్ గెలిచిన జట్టులో కూడా అభిషేక్ మెయిన్ ప్లేయర్.

CINIMA NEWS
https://epaper.teluguraastram.com
తెలుగురాష్ట్రం దినపత్రిక

## 'కాంతారా..' కొత్త ట్రైలర్



రిషబ్ శెట్టి తెరకెక్కించిన 'కాంతార చాప్టర్ 1' అక్టోబర్ 2న విడుదలైంది. ఇప్పటికీ అత్యధిక థియేటర్స్‌లో రన్ అవుతున్న ఈ చిత్రం నుంచి తాజాగా కొత్త ట్రైలర్‌ని చిత్రబృందం విడుదల చేసింది. ఈ ట్రైలర్‌లో సినిమాలోని కీలక సన్నివేశాలన్నింటిని చూపించారు. యాక్షన్ సీన్లను హైలెట్ చేస్తూ కట్ చేశారు. రిషబ్ శెట్టి స్వీయదర్శకత్వంలో హీరోగా నటించి ఈ చిత్రంలో యువరాణి పాత్రలో రుక్మిణి వసంత్ కనిపించారు. గుల్షన్ దేవయ్య కీలక పాత్ర పోషించారు. హొంబలే ఫిలింస్ నిర్మించింది.

## మనం' దర్శకుడితో విజయ్ దేవరకొండ!



'మనం', 'గ్యాంగ్ లీడర్', '24' వంటి సూపర్ హిట్ చిత్రాలని తెరకెక్కించిన విక్రమ్ కే కుమార్‌తో విజయ్ దేవరకొండ ఓ సినిమా చేయనున్నారని సమాచారం. స్టోరీటెల్లింగ్ స్టైల్ ఎమోషనల్ డ్రామా, సైన్స్ ఫిక్షన్ ఎలిమెంట్స్‌ని తన సినిమాలో ఎక్కువగా చూపించే విక్రమ్‌తో విజయ్ చేయబోయే ప్రాజెక్టు గురించి చిత్రబృందం త్వరలో వివరాలు ప్రకటించనుంది.

## నేడు 'తెలుసుకదా' సినిమా విడుదల



సిద్ధు జొన్నలగడ్డ కథానాయకుడిగా నటించిన చిత్రం 'తెలుసు కదా' శుక్రవారం విడుదల కానుంది. శ్రీనిధి శెట్టి, రాశి ఖన్నా కథానాయికలు. ప్రముఖ స్టైలిస్ట్–ఫిల్మ్‌మేకర్ నీరజా కోన దర్శకత్వంలో టీజీ విశ్వప్రసాద్, కృతి ప్రసాద్ ఈ సినిమాను నిర్మించారు. ప్రీరిలీజ్ ఈవెంట్ కూడా ఘనంగానే నిర్వహిం చారు. 'తెలుసుకదా' సినిమాలో రాడికల్, ఇంట్రెస్టింగ్ క్యారెక్టర్ ప్లే చేశా. వరుణ్ అనే వింతమనిషి క్యారెక్టరులో ఏడాది ఒదిగా పోవాల్సివచ్చింది. వరుణ్ అనే క్యారెక్టర్ ఒక్క చుక్క రక్తం చిందించకుండా ఎమోషనల్ వార్, సైకలాజికల్ వైలెన్స్‌ని జనరేట్ చేస్తాడు. అది నా ప్రామీస్. బెర్ముడా ట్రయాంగిల్ మీద నుంచి షిప్ వెళ్లిన, ఎయిర్ క్రాఫ్ట్ వెళ్ళినా దానిలోకి లాగేసు కుంటుంది. ఈ సినిమా కూడా అలాంటి లవ్ ట్రయాంగిల్. ఈ సినిమా చూసిన వాళ్ళందరినీ కూడా అది లాగేస్తుంది' అని కథానాయకుడు సిద్ధు జొన్నలగడ్డ అన్నారు.

## 'ఖలీఫా' గ్లింప్స్ విడుదల




మలయాళ నటుడు పృథ్వీరాజ్ సుకుమారన్ పుట్టినరోజు సందర్భంగా ఆయన ప్రధాన పాత్రలో నటిస్తున్న 'ఖలీఫా' సినిమా నుంచి చిత్రబృందం ఫస్ట్ గ్లింప్స్‌ను విడుదల చేసింది. 'ది బ్లడ్‌లైన్' అనే క్యాప్షన్‌తో వచ్చిన ఈ గ్లింప్స్‌లో పృథ్వీరాజ్ 'ఆమిర్ అలీ' అనే గ్యాంగ్‌స్టర్‌గా కనిపించ బోతున్నారు. ఈ సినిమా గోల్డ్ మాఫియా బ్యాక్‌డ్రాప్‌లో రాబోతుంది. వైశాఖ్ ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తుండగా.. జిను వి. అబ్రహం, సూరజ్ కుమార్ సంయుక్తంగా నిర్మిస్తున్నారు. జేక్స్ బెజారు సంగీతం అందిస్తున్నారు. ఈ చిత్రం ఓనం సందర్భంగా 2026లో విడుదల చేయనున్నారు.




## తెలుగు బిగ్ బాస్ రియాల్టీ షోపై పోలీసులకు ఫిర్యాదు

తెలుగులో ప్రసారమవుతున్న ప్రముఖ రియాలిటీ షో 'బిగ్ బాస్' మరోసారి వివాదంలో చిక్కుకుంది. ఈ కార్యక్రమం అశ్లీలతను ప్రోత్సహిస్తూ యువతను తప్పుదోవ పట్టిస్తోందని ఆరోపిస్తూ హైదరాబాద్‌లోని బంజారాహిల్స్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు నమోదైంది. సిద్దిపేటకు చెందిన కమ్మరి శ్రీనివాస్, బి. రవీందర్ రెడ్డి అనే ఇద్దరు యువకులు ఈ ఫిర్యాదు చేశారు. బిగ్ బాస్ షోలో ప్రసారమయ్యే కంటెంట్ కుటుంబంతో కలిసి చూసేలా లేదని, యువతపై తీవ్రమైన ప్రతికూల ప్రభావం చూపుతోందని వారు తమ ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ షో ద్వారా సమాజానికి తప్పుడు సంకేతాలు వెళుతున్నాయని వారు ఆరోపించారు. గతంలోనూ బిగ్ బాస్ షోపై పలు సందర్భాల్లో విమర్శలు వచ్చాయి. అయితే, నేరుగా పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయడం ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది.

## హృతిక్‌కు హైకోర్టులో ఊరట..



ప్రముఖ బాలీవుడ్ నటుడు హృతిక్ రోషన్ ఇటీవల ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించిన విషయం తెలిసిందే. అనుమతి లేకుండా తన ఫోటోలను వాడుతున్నారని ఆయన కోర్టులో పిటిషన్ వేశారు. తాజాగా ఆయనకు కోర్టులో స్వల్ప ఊరట లభించింది. ఇకపై అనుమతి లేకుండా హృతిక్ ఫోటోలు వాడడానికి వీల్లేదని కోర్టు ఆదేశించింది. వెంటనే హృతిక్ ఫోటోలను తొలగించాలని ఇ-కామర్స్ వెబ్‌సైట్లకు సూచించింది. అయితే అనుమతి లేకుండా తన వాయిస్, ఫోటోలను ఇన్‌స్టాగ్రామ్, ఫ్యాన్స్ పేజీలలో ఉపయోగించుకుంటున్నారని హృతిక్ చేసిన ఆరోపణలను కోర్టు తోసిపుచ్చింది. అభిమానుల పేజీలలో వాడుకునేందుకు ప్రస్తుతానికి అనుమతి ఇచ్చింది. హృతిక్ పేరు, డ్యాన్స్ వీడియోలతో ట్యూటోరియల్స్‌ను విస్తృతంగా ప్రచారం చేస్తున్నారని నటుడి తరఫు న్యాయవాది కోర్టుకు తెలిపారు. దీనిపై స్పందించిన న్యాయస్థానం వారు ప్రజలకు నేర్పించడం కోసం ఆ డ్యాన్స్ వీడియోలను ఉపయోగిస్తున్నారని తెలిపింది. అందులో వాణిజ్య ప్రయోజనం ఏమాత్రం లేదని.. ఎవరైనా ఉపయోగించుకోవచ్చని పేర్కొంది.

## నడుము ఒంపులతో గిలిగింతలు పెడుతున్న రాశిఖన్నా!



నటి రాశి ఖన్నా తాజాగా చీరకట్టులో మెరిసి తన అందాలతో కుర్రకారుని కట్టిపడేసింది. ఈ బ్యూటీ తాజాగా తన నెక్ట్స్ మూవీ ప్రమోషన్స్ లో భాగంగా ఓ రియాల్టీ షో కోసం చీరకట్టుతో మెరిసింది.. ఊదారంగు చీరలో నడుము అందాలను హైలెట్ చేస్తూ ఈ హీరోయిన్ షేర్ చేసిన ఫోటోలకు అందరూ మంత్ర ముగ్ధులవుతున్నారు.. తాజాగా రాశి ఖన్నా సిద్దు జొన్నలగడ్డతో కలిసి నటిస్తున్న చిత్రం తెలుసు కదా.. విడుదల తేదీ దగ్గర పడుతున్న నేపథ్యంలో తాజాగా చిత్ర బృందం మూవీ ప్రమోషన్స్ లో జోరు పెంచింది. అందులో భాగంగా సినిమా ప్రమోషన్స్ లో భాగంగా ఇలా పరుపులు కలర్ చీరలో మెరిసింది రాశి ఖన్నా. ఈ సినిమా ప్రమోషన్స్ లో భాగంగా నాగార్జున హొస్టుగా చేస్తున్న ప్రముఖ బుల్లితెర బిగ్గెస్ట్ రియాల్టీ షో బిగ్ బాస్ లోకి వచ్చింది. సిద్దు జొన్నలగడ్డ, రాశి ఖన్నా తో పాటు శ్రీనిధి శెట్టి కూడా వచ్చి సందడి చేశారు. అయితే ఈ సినిమా ప్రమోషన్స్ కోసం బిగ్ బాస్ షోకి వచ్చిన రాశి ఖన్నా పర్పుల్ కలర్ చీరలో అందంగా ముస్తాబై వచ్చి ఈ షోలో సెంటరాఫ్ అట్రాక్షన్ గా నిలిచింది. అంతే కాదు ఈ పర్పుల్ కలర్ చీరలో ఉన్న ఫోటోలను తన ఇన్‌స్టాగ్రామ్ ఖాతాలో కూడా షేర్ చేసింది.అలాగే తెలుసు కదా మూవీ ప్రమోషన్స్ లో భాగంగా అంటూ క్యాప్షన్ కూడా ఇచ్చింది. పర్పుల్ కలర్ లోని చెంకీల చీరలో తళుక్కుమంటూ మెరుస్తోంది. స్లీవ్ లెస్ బ్లౌజ్ తో నడుము అందాలను హైలెట్ చేస్తూ ఫోటోలకు ఫోజులు ఇచ్చింది.ప్రస్తుతం ఈ పర్పుల్ కలర్ శారీలోని ఫోటోలు చూసిన కుర్ర కారు ఫైర్ ఎమోజీలను షేర్ చేస్తూ హాట్ లుక్ అంటూ కామెంట్లు పెడుతున్నారు. అలా రాశి ఖన్నా తన చీరకట్టుతో అందరినీ పడగొట్టింది. రాశిఖన్నా సినిమాల విషయానికి వస్తే.. ఊహలు గుసగుసలాడే సినిమాతో టాలీవుడ్లోకి హీరోయిన్ గా ఎంట్రీ ఇచ్చిన ఈ ముద్దుగుమ్మ మొదటి సినిమాతోనే ఎంతోమందిని అట్రాక్ట్ చేసింది.ఆ తర్వాత స్టార్ హీరోలతో పలు సినిమాలు చేసి తమిళ, హిందీ,మలయాళ భాషల్లో కూడా హీరోయిన్ గా రాణించింది. తెలుగులో హీరోయిన్ గా చివరిగా నాగచైతన్య హీరోగా వచ్చిన థాంక్యూ మూవీలో కనిపించింది. ఆ తర్వాత పలు తమిళ, హిందీ సినిమాల్లో రాణించి.. ఇప్పుడు తెలుసు కదా మూవీతో అక్టోబర్ 17న మన ముందుకు రాబోతుంది. అలాగే పవన్ కళ్యాణ్ తో ఉస్తాద్ భగత్ సింగ్ సినిమాలో కూడా నటిస్తుంది. ఈ సినిమాలో శ్రీలీల మెయిన్ హీరోయిన్ కాగా..మరో కీ రోల్ కోసం రాశిఖన్నాని తీసుకున్నారు. ఈ చిత్రానికి హరీష్ శంకర్ దర్శకత్వం వహిస్తున్నారు. ఇక ఈ సినిమాలో తాను నటిస్తున్నట్టు పవన్ కళ్యాణ్ పుట్టినరోజు సందర్భంగా పవన్ కళ్యాణ్ కు విషెస్ చెబుతూ.. ఆమె సినిమా సెట్ నుండీ ఒక ఫోటో షేర్ చేసింది. ఇన్‌స్టాగ్రామ్ లో షేర్ చేసిన ఈ ఫోటోతో ఈమె ఇందులో నటిస్తోంది అని క్లారిటీ వచ్చిన విషయం తెలిసిందే. అలాగే బాలీవుడ్ లో ఫర్హాన్ అక్తర్ తో కలిసి 120 బహదూర్ మూవీలో కూడా నటిస్తోంది.

# ఈ నెల 18న కె-ర్యాంప్ విడుదల...

## తిరుమల శ్రీవారిని దర్శించుకున్న కిరణ్ అబ్బవరం

**తిరుమల శ్రీవారిని దర్శించుకున్న హీరో కిరణ్ అబ్బవరం**
**'కె-ర్యాంప్' సినిమా విజయం కోసం స్వామివారి ఆశీస్సులు**
**దర్శనానంతరం మీడియాతో మాట్లాడిన కిరణ్ అబ్బవరం**
**దీపావళి కానుకగా అక్టోబర్ 18న సినిమా విడుదల**
**సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న తిరుమల ఫోటోలు**



యువ కథానాయకుడు కిరణ్ అబ్బవరం తన కొత్త సినిమా 'కె-ర్యాంప్' విడుదల సందర్భంగా తిరుమల శ్రీవారి ఆశీస్సులు అందుకున్నారు. గురువారం ఉదయం ఆయన స్వామివారిని దర్శించుకున్నారు. సినిమా ప్రచార కార్యక్రమాల్లో భాగంగా చిత్ర బృందం ఈ దైవ దర్శనం చేసుకుంది. దర్శనానంతరం ఆలయ అర్చకులు వారికి స్వామివారి తీర్థప్రసాదాలను అందజేసి ఆశీర్వదించారు. ఆలయం వెలుపల మీడియాతో కిరణ్ అబ్బవరం మాట్లాడుతూ, తాము నటిస్తున్న 'కె-ర్యాంప్' చిత్రం ఘనవిజయం సాధించాలని మనస్ఫూర్తిగా ఏడుకొండల స్వామిని వేడుకున్నట్లు తెలిపారు. ఈ చిత్రాన్ని దీపావళి కానుకగా అక్టోబర్ 18న ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్నట్లు ఆయన వెల్లడించారు. ఈ సందర్భంగా కిరణ్, యుక్తిల తిరుమల పర్యటనకు సంబంధించిన ఫోటోలు, వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. జైన్స్ నాని దర్శకత్వంలో తెరకెక్కిన ఈ చిత్రాన్ని హాస్య మూవీస్, రుద్రాంశ్ సెల్యులాయిడ్ పతాకాలపై రాజేష్ దండా, శివ బొమ్మకు సంయుక్తంగా నిర్మించారు. ఈ సినిమాలో సాయి కుమార్, నరేష్, వెన్నెల కిశోర్, మురళీధర్ గౌడ్ వంటి ప్రముఖ నటులు కీలక పాత్రల్లో నటించారు.

## మైసా'కి జేక్స్ బిజోయ్ మ్యూజిక్



ఫీమేల్ సెంట్రిక్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా రాబోతున్న సినిమా 'మైసా'. రష్మిక మందన్నా ప్రధాన పాత్రలో నటిస్తున్నారు. ఈ సినిమాతో రవీంద్ర పుల్లె డైరెక్టర్‌గా పరిచయమవుతున్నారు. ఈ చిత్రం టైటిల్, ఫస్ట్ లుక్ పోస్టర్ సోషల్ మీడియాలో ఆకట్టుకునేలా ఉన్నాయి. అన్ ఫార్ములా ఫిల్మ్స్ సంస్థ ఈ సినిమాను పాన్ ఇండియా స్థాయిలో నిర్మిస్తోంది. ప్రస్తుతం ఈ సినిమా షఉటింగ్ కొనసాగుతోంది. 'సరిపోదా శనివారం' ఫేం జేక్స్ బిజోరు మ్యూజిక్ అందిస్తారని మేకర్లు ప్రకటించారు. ఈ సందర్భంగా జేక్స్ బిజోరు ట్రైబల్ వాయిద్యాలతో రీరికార్డింగ్ చేస్తున్న వీడియోను విడుదల చేశారు. శ్రేయాస్ పి.కృష్ణ సినిమాటోగ్రఫీగానూ, ఆండి లాంగ్ కొరియోగ్రఫీని అందిస్తున్నారు.

TELUGU RASTRAM . Printed, Published and Owned by A.RAJASEKHAR. Printed at Ajay Sri Printers, D.No. 4/151, Aithabathulavari centre, S.Yanam, Uppalaguptam Mandal, Dr B.R. ambedkar konaseema Dist, A.P Published at D.No. 4-151, Aithabathulavari Centre, S.Yanam, Uppalaguptam Mandal, Dr B.R. ambedkar konaseema Dist, A.P. Editor: A.RAJASEKHAR, . RNI NO. APTEL/2016/66202, email: telugurastram2016@gmail.com, Phone No. 8074368339